## ఎస్.ఎన్.డి.పి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చేపడుతున్న ఇంజనీరింగ్ ప్రాజెక్టలు, ఎస్.ఎన్.డి.పి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో నగరంలోని అన్ని జోన్లలో చేపడుతున్న ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు, ఎస్.ఎన్.డి.పి పనుల పై జోనల్ కమిషనర్‌లు , ప్రాజెక్ట్స్ ఇంజనీర్‌లు, ప్లానింగ్, భూ సేకరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంజనీరింగ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఒక్కో ప్రాజెక్ట్ పురోగతిని కమిషనర్ కు వివరించారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ప్రతిబంధకాలు, సవాళ్లు, పెండింగ్ పనులు, అందుకు గల కారణాలను తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల వేగంగా పూర్తికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రాజెక్ట్ ల పూర్తికి నిధుల కొరత లేదన్నారు. యుటిలిటీ షిఫ్టింగ్, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. హెచ్‌సిటీ కింద చేపడుతున్న పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్‌లు అనురాగ్ జయంతి , బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, హేమంత్ కేశవ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, రవి కిరణ్, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ జోతిర్మయి, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, ప్రత్యేక ఉప కలెక్టర్ రాములు నాయక్, ఎస్.ఈ, ఈఈ లు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ వార్త

# ఫ్లెక్సీల వార్

**జూబ్లీ టికెట్ కోసం అధికార పార్టీలో పోటీ - ఆశావహులంతా బలప్రదర్శనకు సమాయత్తం - ప్రజల ఆకాంక్ష పేరుతో డివిజన్ల వారీగా బ్యానర్‌లు - అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమని రేవంత్ ప్రకటించినా తగ్గేదేలే అంటున్న సీనియర్లు కచ్చితంగా బరిలో ఉంటానంటున్న మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ - ఎవరి వెంట వెళ్లాలో తేల్చుకోలేకపోతున్న కార్యకర్తలు**




రావాలి అంజన్న.. కావాలి అంజన్న అంటూ వెలసిన పోస్టర్లు

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించి గెలుపు బావుటా ఎగుర వేయటానికి బీఆర్ఎస్ దూసుకుపోతుండగా అధికార పార్టీ టికెట్ కోసం అంతర్గత పోటీతో సతమత మవుతోంది. ఒకవైపు అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేసినా స్థానిక నేతలు అభ్యర్థిత్వాన్ని దక్కించుకొనేందుకు ఎవరికి వారే సై అంటున్నారు. ఈ నేపథ్యంలో బలమైన అభ్యర్థులుగా తమను తాము నిరూపించుకొనేందుకు ఫ్లెక్సీల వార్‌కు తెరలేపారు.

**మారుతున్న చిత్రం**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తలెత్తిన ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తోంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో ఆ పార్టీ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకు టిక్కెట్ ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. దీనికి తోడు క్షేత్రస్థాయిలో కార్యకర్తలను, నేతలను సన్నద్ధం చేసేందుకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో సమీక్షా సమావేశాలు సైతం నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్ నుంచి తిరిగి బీఆర్ఎస్ గెలుపు ప్రస్థానాన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేయడమే కాకుండా పార్టీ నేతలకు, కార్యకర్తలను ఆ దిశగా నడిపే ప్రయత్నం చేస్తున్నారు. డివిజన్ల వారీగా నేతలను ఇంఛార్జిలుగా కేటాయించారు. ఇదిలా ఉంటే అధికారపార్టీలో తీరు మరోలా ఉంది. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీపడిన అజారుద్దీన్‌కు ఇప్పటికే పార్టీ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. దీంతో ఇంతకుముందు ఇక్కడి నుంచి పోటీ చేసిన నవీన్‌యాదవ్‌కు ఊహించని రీతిలో మరోసారి బరిలోకి దిగేందుకు పలువురు సీనియర్ నేతలు ముందుకొచ్చారు.

**రేసులో ఉద్దండులు**

ఎప్పటికప్పుడు అధికారంలో ఉన్న పార్టీలోకి అడుగుపెట్టే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సైతం జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తాను పోటీలో లేను అంటూనే గెలుపుకోసం అధిష్టాన నిర్ణయం అంటూ తన మనసులోని మాటను చెప్పకనే చెప్పారు. అంతేకాకుండా తొలినుంచి 'అవునం టూ కాదనిలే' అన్న చందంగా వ్యవహరించే దానం గతంలోనూ క్షణకాలంలోనే పార్టీలు మారారు. ఈ సారి ఇలానే జూబ్లీహిల్స్ బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మరోవైపు మాజీ ఎంపీగా, కాంగ్రెస్ పార్టీలో సినియర్‌గా ఉన్న అంజన్‌కుమార్ యాదవ్ తాను కచ్చి తంగా బరిలో ఉంటానని ఇప్పటికే స్పష్టం చేశారు. రావాలి అంజన్న.. కావాలి అంజన్న.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల ఆకాంక్ష పేరుతో డివిజన్ల వారీగా ఫ్లెక్సీలు వేయించారు. సమావేశాలు నిర్వహి స్తున్నారు. జూబ్లీహిల్స్ సీటును తనకంటే సీనియర్‌కు ఇస్తే తాను కాదనని మరో బాంబు పేల్చారు. నగర మేయర్‌గా పనిచేసిన బొంతు రామ్మోహన్ సైతం ఇక్కడి నుంచి పోటీలో నిలిచేందుకు పోటీపడుతున్నారు. ఆయన సైతం ఇప్పటికే ఫ్లెక్సీలు కట్టడమే కాకుండా నియోజకవర్గంలోని పలు డివిజన్లలో పర్యటనలు చేశారు. తొలినుంచి టిక్కెట్‌పై ఆశపెట్టుకున్న నవీన్‌యాదవ్ ఇప్పటికే తన స్వచ్ఛంద సంస్థ పేరుతో బారసాలలు, శ్రీమంతులు నిర్వహించారు. తాజాగా బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించి యువత దృష్టిని తనవైపు మలుచుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు వేయించారు. ఇక కార్పొరేటర్‌గా ఉన్న సీఎన్ రెడ్డి సైతం ఈ ఫ్లెక్సీల వార్‌లో నేను ఉన్నానంటూ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో తన ఫ్లెక్సీలను వేయించారు.

**హైకమాండ్‌కు పరీక్ష..!**

పార్టీ అభ్యర్థిత్వం ఖరారు వ్యవహారం ఒక ఎత్తైతే అభ్యర్థిని నిలిపిన తరువాత ఇంతమంది నేతలను ఒకతాటికి తీసుకురావడం హైకమాండ్‌కు తలనొప్పి అంశంగా మారే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్‌లో ఉండే స్వేచ్ఛ నియోజకవర్గ రాజకీయాల్లోనూ కనబడుతున్నప్పటికి కార్యకర్తల్లో ఇది కాస్త గందర గోళానికి దారి తీస్తోంది. ఇప్పటికైనా అధిష్టానం అభ్యర్థి విషయంలో స్పష్టతనిస్తేనే బలప్రద ర్శనలు నిలిచి కార్యకర్తలకు మనోధైర్యం వచ్చే అవకాశం ఉందనే భావన పార్టీ వర్గాల్లో స్పష్ట మవుతోంది.




# అవినీతి జలగలు

- అపార్ట్‌మెంట్లలో ప్యానల్ బోర్డుకు 30వేలు
- షాపింగ్ కాంప్లెక్సులు, హైరైజ్ భవనాలకు అంతేలేదు
- శివారు సర్కిళ్లలో వివాదాస్పదంగా అధికారుల తీరు
- గతంలో ఏసీబీకి చిక్కినా మళ్లీ వసూళ్ల బాటే తాజాగా ఏడిఈ అంబేడ్కర్ ఇంట్లో ఏసిబి సోదాలు
- వివిధ ప్రాంతాల్లో వందకోట్ల ఆస్తుల గుర్తింపు

అవినీతి బకాసురులకు నిలయంగా మారిన విద్యుత్ కార్యాలయం

**హైదరాబాద్, సెప్టెంబరు 16,ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖలో అవినితి అనకొండలకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది...లక్షలు, కోట్లు పెట్టి పోస్టుల్లోకి వచ్చాం మమ్మల్ని ఎవరేంచేస్తారులే అన్న చందంగా మారింది. విద్యుత్ కనెక్షన్ల కోసం వెల్లిన వినియోగారుల నుంచి నేరుగా లంచం తీసుకుంటున్న అధికారులు కొంద రైతే..తమ బినామీల ద్వారా డబ్బులూ చేస్తూ కోట్లకు కోట్లు కూడబెట్టుకుంటున్న అధికారులు మరికొందరు. ఇటీవల గచ్చిబౌలి ఏడీఈ సతీష్ లంచం తీసుకుంటూ ఎసిబి పట్టుబడగా తాజాగా మరో అవినీతి అనకొండ బయటపడింది. ఇబ్రహీం బాగ్ ఏడీఈగా పనిచేస్తున్న అంబేడ్కర్ ఇంటితోపాటు మరో 15ప్రాంతాల్లో ఏసిబి సోదాలు నిర్వహించింది. ఈసోదాల్లో దాదాపు 2 కోట్ల నగదును అధికారులు గుర్తించారు. అలాగే మరో మూడుప్లాట్లు, గచ్చిబౌలిలో ఖరీదైన భవనం, సూర్యాపేటలో 10ఎకరాల స్థలం ఉన్నట్లు గుర్తించారు.

అపహస్యం అవుతున్న ఆన్‌లైన్ సర్వీస్..

విద్యుత్‌శాఖలో ఆన్‌లైన్ సర్వీస్ ఆపహస్యం పాలవుతుంది. కనెక్షన్ కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసిన వినియోదారులకు నెలలు దాటినా మీటర్ ఇవ్వడం లేదు. పైగా అదిలేదు ఇది లేదంటూ నానాతిప్పలు పెడుతున్నారు. ఒకవేళ వాళ్లు చెప్పినట్లు విని ఎంతోకొంత చెల్లిస్తే రెండుమూడు రోజుల్లో మీటర్ మంజూరు చేస్తున్నారు. ఇలా నగరంలోని ఒక్కో మీటర్‌కు 10నుంచి 20వేలు డిమాండ్ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో అప్లై చేస్తే కేవలం 1600-2000 వరకు ఖర్చు అయ్యేదానికి అంత చెల్లించలేక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. పైగా ఆన్‌లైన్ అప్లై చేసినవారికి రెండురోజుల్లోనే మీటర్ మంజూరు చేసినట్లు ఉన్నతాధికారులకు చూపుతున్నారు. ఓపక్క సిఎండీ డిస్కం ప్రక్షాలన చేపుడుతన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మాత్రం మారడం లేదంటూ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సిబ్బం దికి వస్తాసు పలుకున్నారంటూ విమర్శిస్తున్నారు.

లక్షల్లో జీతాలు తీసుకుంటున్నా..

విద్యుత్‌శాఖలో ప్రతినెలా లక్షల్లో జీతాలు తీసుకుం టున్నా.. లంచాలు లేకుండా కొంతమంది అధికారులు ఏపనీ చేయడం లేదు. గ్రేటర్ ప్రతినెల వందల సంఖ్యలో కొత్తవిద్యుత్ కనెక్షన్లు వస్తున్నాయి. శివారు ప్రాంతాల్లో కొత్తలైన్లు వేయడం తోపాటు వందల సంఖ్యలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మరు ల్లు అందు బాటులోకి తెస్తున్నారు. కొత్త కనెక్షన్లు మంజూరు మొదలు, అపార్టుమెంట్లకు ప్యానల్ బోర్డు కేటాయించడం ఏపనిచేయాలన్నా వినియోగ దారులనుంచి అందినకాడికి దండుకుంటూ కొందరు ఉద్యోగులు అక్రమాలకు పాల్పడుతున్నారు. అపార్ట్‌మెంట్ విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలంటే ఒకరేట్, త్రీఫేజ్ కనెక్షన్ తీసుకునేందుకు మరోరేట్ మీటర్ ఛేంజ్ చేసుకోవాలంటే ఇంకోరేట్..ఇలా ఒక్కో పనికి ఒక్కోరేటుతో అక్రమాలకు పాల్పడుతున్నారు.

**ఏది కావాలన్నా లంచం ఇయ్యాల్సిందే..**

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు వేయాలన్నా ప్రతిపనికి ముందుగా అధి కారులు ఎస్టిమేషన్లు వేయాలి. ఈ ఎస్టిమేషన్లు వేసేటప్పుడే కొంతమంది అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎస్టిమే షన్లు వేసేముందు అడిగినంత చెల్లిస్తే ఒకలా, డబ్బులివ్వకపోతే మరోలా ఎస్టిమేషన్లు రూపొందిస్తూ సంస్థ ఆదాయానికి గండి కొనడుతున్నారు. ఇటీవల ఇలాంటి పరిస్థితులు శివార్లలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఏసీబీకి చిక్కి అది కారులు సైతం తిరిగి విధుల్లో చేరిన తర్వాత కూడా యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేట ప్పుడు లోడ్ ఆధారంగా ప్రత్యేకంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డిటిఆర్)లు ఏర్పాటు చేయాలి. అయితే పలు ప్రాంతాల్లో కొంతమంది అధికారులు డిస్కంకు చెందిన సొమ్ముతో ఇష్టారా జ్యంగా ట్రాన్స్‌ఫార్మర్లు పెడుతూ అక్రమాలకు పాల్పడతున్నారు. శివారు ప్రాంతాల్లో కొత్త విద్యుత్ కనెక్షన్లను ఇచ్చేందుకు కొంతమంది వేలల్లో డిమాండ్ చేస్తున్నారు. కొత్తమీటర్‌కోసం దరఖాస్తు చేసుకున్నా ఎంతో కొంత మీటర్ కోసం ఇచ్చేవరకు వచ్చేటట్లు లేదని పలువురు వినియోగదారులు విమర్శిస్తున్నారు. భవనాలు అపార్ట్‌మెంట్లకు 4మీటర్లు దాటితే ప్యానల్ బోర్డు తప్పక ఏరా ్పటు చేసుకోవాలి.

ప్యానల్ బోర్డుకు రూ.25వేల నుంచి 30వేల వరకు ఖర్చ వుతుంది. ఇలా చేయకపోయినా రూ.10-15వేలు చెల్లిస్తే చాలు చాలా ప్రాంతాల్లో ప్యానల్ బోర్డు లేకుండానే ఒకటిరెండు మీటర్లు కేటాయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఏఈ నుంచి మొదలుకొని ఏడీఈ, డీఈ, టెక్నికల్ ఏఈ ఇలా ప్రతిఒక్క అధి కారికి ఎంతోకొంత చెల్లిస్తే కానీ పనికావడం లేదు. ఎవరికీ డబ్బులు చెల్లింకపోతే ఆఫీసుల చుట్టూ నెలలకొద్దీ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

కొంతమంది అధికారులు కమర్షియల్ కేటగిరీలో ఉన్నకనక్షన్లు డొమెస్టిక్ కేటగిరీలోకి మార్చుతూ డబ్బులు వసూలు చేస్తున్నా రన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఒప్పుకున్న కోటి రూపాయలు ఇవ్వనందుకే

## శ్రీకాంత్ రెడ్డి హత్య

**- ముగ్గురి అరెస్టు**

**కుషాయిగూడ, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** ఒప్పుకున్న కోటి రూపాయలు ఇవ్వకుండా పనిలో నుంచి తీసివేసినందుకే కక్ష సాధింపునకు మృతుడు మొగుళ్ళ శ్రీకాంత్ రెడ్డిని హత్య చేసినట్లు పోలీసులు ఎట్టకేలకు తేల్చారు. ఈనెల 12 ఆదివారం సాయంత్రం రాచకొండ పోలీస్ కమిషనరేట్ మల్కాజిగిరి జోన్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ బి కాలనీ మోలాలి మంగాపురంలో జరిగిన ఒరియల్టర్ మొగుళ్ళ శ్రీనివాసరెడ్డి దారుణ హత్య విషయమై రక్షకు పాల్పడిన ముగ్గురు నిందితులు లాలాగూడ శాంతినగర్ ప్రాంతానికి చెందిన ఏ 1, బైకోన్ సత్యనారాయణ కుమారుడు ధనరాజ్ అలియాస్ ధను యాదవ్ (32), ఎ2, మల్కాజ్గిరి మీర్జాలగూడకు చెందిన జోసెఫ్ కుమారుడు డిసౌజ డేనియల్ (28), ఏ 3, శాంతినగర్ లాలాగూడ ప్రాంతానికి చెందిన వెంకట రాములు కుమారుడు పేజీ రామేని సంతోష్ కుమార్ (38) లు కలిసి మృతుడు శ్రీకాంత్ రెడ్డిని దారుణంగా హత్య చేయడంతో సదరు ముగ్గురు నిందితులను మంగళవారం సాయంత్రం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు ఇతర నేరాలు ఉండడంతో పాటు రౌడీషీట్ సైతం కలిగి ఉన్న ఏ వన్ నిందితుడు ధనరాజ్ అలియాస్ ధను యాదవ్ మృతుడు శ్రీకాంత్ రెడ్డి వద్ద బౌన్సర్ గా సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడు. లిటిగేషన్ తగాదా భూములు తీసుకొని సెటిల్ చేసుకుని అలవాటు గల మృతుడు శ్రీకాంత్ రెడ్డి బోగారం వద్ద గల ఫేస్ 1, ఫేస్ 2 లేఅవుట్ వెంచర్లను అభివృద్ధి చేసే కార్యక్రమంలో సహాయకుడిగా ఉన్నందుకు కోటి రూపాయల గుడ్విల్ తో పాటు నెల నెల జీతం సైతం ఇవ్వడానికి శ్రీకాంత్ రెడ్డి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఇవ్వాల్సిన కోటి రూపాయల గుడ్ విల్ నిందితుడు ధనరాజుకు ఇవ్వకపోగా గట్టిగా అడిగినందుకు ధన్ రాజును పనిలోంచి తీసివేశాడు. డబ్బులు మిగతా 2లో

## బతుకమ్మకుంటకు పునరుజ్జీవం

**బతుకమ్మ ఉత్సవాలకు ముస్తాబు**

**25న సిఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు పూర్తి**



బతుకమ్మకుంటను పరిశీలిస్తున్న వేంనరేందర్‌రెడ్డి, మేయర్ విజయలక్ష్మీ, వి.హనుమంతరావు, రోహిన్‌రెడ్డి, కమిషనర్లు రంగనాథ్, ఆర్.వి.కర్ణన్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** బతికే ఉన్నాను అని నిరూపించుకున్న బతుకమ్మ కుంట.. పేరును సార్ధకత చేసు కుంటూ ఉత్సవాలకు సిద్ధమోతోంది. ఈ నెల 25వ తేదీన బతుకమ్మ ఉత్సవాలకు వేబోతుంది. దీనికి సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి పండగ వాతావరణంలో బతుకమ్మకుంటను నగర ప్రజలకు అంకితం చేయనున్నారు. ఈనే పథ్యంలో మంగళవారం బతుకమ్మ కుంట వద్ద ఏర్పాట్లను సిఎం సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజ యలక్ష్మి ్మ, క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షి ంచారు. వీరితోపాటు హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, జలమండలి ఎండీ కె. అశోక్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొ ని అక్కడి ఏర్పాట్ల తీరును వివరించారు. జాతీయ స్థాయిలో బతు కమ్మ కుంటకు గుర్తింపు వచ్చేలా ఇక్కడ బతుకమ్మ ఉత్సవాలు జరగాలని వేంనరేందర్ రెడ్డి అధికారులకు సూచిం చారు. అలాగే కుంట చుట్టూ ఏర్పాటు చేసిన ఆకర్షణలను అడిగి తెలుసు కున్నారు. ఆక్రమణలకు గురై నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయి పిచ్చి మొక్కలతో అటువైపు వెళ్లాలంటే కాదు.. కనీసం చూడాలంటే భయపడే విధంగా బతుకమ్మ కుంట మారిపోయింది. కబ్జాల చెర నుంచి విముక్తి చేసి.. సర్వాంగ సుందరంగా బతుకమ్మ కుంటగా తీర్చడంలో హైడ్రా కృషి అభినందనీయమన్నారు.

## నగరానికి మరో పాస్‌పోర్టు కేంద్రం అవసరం : శ్రీధర్‌బాబు

**గచ్చిబౌలి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** ఐటి కారిడార్ పరిధిలోని రాయదుర్గంలో నతనంగా పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని మంగళ వారం ప్రారంభించారు. గతంలో షేక్‌పేటలో ఉన్న కేంద్రాన్ని రాయదుర్గంకు మార్చి, అత్యాధునిక సదుపాయాలతో అందు బాటులోకి తీసుకువచ్చారు. నూతన పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి డి.శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు కోటి మంది నూతనంగా పాస్‌పోర్టు కోసం



రాయదుర్గం పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

దరఖాస్తు చేసుకుంటున్నారని, అందులో తెలంగాణ వాటా 11లక్షల వరకు ఉంటుందన్నారు. తెలంగాణలో ఉంటున్న ప్రజలు ఇతర దేశాల్లో విద్య, వ్యాపారం, మిగతా 2లో

'పవర్‌ఫుల్' హోంగార్డులకు

## ఉద్వాసన?

**- పశ్చిమ మండల పోలీస్ స్టేషన్లలో పైరవీ రాయుళ్లపై ఉన్నతాధికారులు సీరియస్**
**- బదిలీ అయినా వదలని హోంగార్డులపై నివేదికకు ఆదేశం**
**-'వార్త'కు స్పందన**

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** 'అక్కడ హోంగార్డులే పవర్' పేరుతో వార్తలో ప్రచురితమైన కథనంపై నగర పోలీసు ఉన్నతాధికారులు స్పందించారు. పశ్చిమ మండల పరిధి లోని పోలీస్ స్టేషన్లలో చాలా ఏళ్లుగా హోంగా ర్డులు విధులు నిర్వహిస్తున్నారు. బదిలీలైనప్పటికి పైరవీలు చేసుకుంటూ ఆయా పోలీస్ స్టేషన్లను అంటిపెట్టుకొని ఉంటున్నారు. ఈ క్రమంలోనే సుధీర్ఘ కాలంగా పోలీస్ స్టేషన్లలో ఉన్న హోంగార్డుల జాబితాను పంపాలంటూ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు మంగళ వారం ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో చాలా ఏళ్లుగా ఉన్న హోంగార్డుల జాబితాను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపారు. ఈ క్రమం లోనే నగరంలోని చాలా మేర ఠాణాల్లో, మండల పరిధిలో హోంగార్డులు ఏళ్లుగా తిష్టవే సుకొని ఉన్న విషయాన్ని గుర్తించారు. జూబ్లీహిల్స్‌లో అయిదు గురు, బంజారా హిల్స్‌లో అయిదుగురు, బోరబండలో ముగ్గు రు, ఫిల్మ్‌నగర్‌లో, ఎస్సార్‌నగర్‌లో ఇద్దరికిపైగా ఉన్నట్లు గుర్తించి నివేదికలను పంపారు. కాగా ఒకటి, రెండు రోజుల్లో పూర్తిస్థాయి బదిలీలు ఉండే అవకాశం ఉందని సమాచారం.



డ్రోన్ సాయంతో మూసీలో గాలిస్తున్న దృశ్యం

## ఆశలు గల్లంతేనా?

**మూసీలో కొనసాగుతున్న గాలింపు చర్యలు**

**నాలాలో కొట్టుకుపోయిన వారి ఆచూకీకోసం గాలింపు**

**డ్రోన్‌తో మూసీ మొత్తం జల్లెడ పడుతున్న హైడ్రా సిబ్బంది**

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** నాలల్లో పడి ఆదివారం గల్లంతైన ముగ్గురి కోసం హైడ్రా గాలింపు చర్యలను కొనసా గిస్తోంది. రెండురోజులపాటు నాలాలను పరి శీలించిన అనంతరం మంగళవారం మూసీ నదిలోనూ గాలింపు చర్యలు చేపట్టింది. డ్రోన్ సాయంతో మూసీ నది పరివాహకమంతా పరిశీలించింది. అయినా ప్రయోజనం లేకపోయింది. ముషీరాబాద్ వినోభా కాలనీలో కాలువలో కొట్టుకుపోయిన దినేష్ అలియాస్ సన్నీకి చెందిన ద్విచక్రవాహనాన్ని 150 మీటర్ల దూరంలో కనుగొన్న హైడ్రా సిబ్బంది.. మంగళవారం దాన్ని వెలికి తీసింది. ఈ బైకు దొరికన చోటు నుంచి దుర్ఘటన జరిగిన ప్రాంతం వరకూ ప్రతి క్యాచ్‌పిట్‌ను తెరచి.. భూగర్భ డ్రైనేజీ మార్గంలో వెళ్లి మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది : ఎమ్మెల్యే తలసాని



సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని.

**బేగంపేట సెప్టెంబరు 16,ప్రభాతవార్త**

ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మంగళవారం సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సికింద్రాబాద్, అమీర్ పేట,ఖైరతాబాద్,ముషీరాబాద్ మండలాల పరిధిలోని 47మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు తులం బంగారం ఎప్పుడిస్తారు అని అధికారులను ప్రశ్నించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డ పెండ్లికి చేయూత అందించాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నట్లు వివరించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు అవు తున్నా నేటి వరకు తులం బంగారం ఇస్తామన్న హామీ నెరవేరలేద న్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు,టి.మహేశ్వరి శ్రీహరి,కుర్మ హేమలత,చీరె సుచిత్ర శ్రీకాంత్,మాజీ కార్పోరేటర్ నామన శేషుకువ రి,తహశీల్దార్ పాండునాయక్,రెవెన్యూ అధికారులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రి కొండాకు ఆహ్వానం



శ్రీదేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలకు మంత్రి కొండా సురేఖను ఆహ్వానిస్తున్న ఈఓ మనోహర్‌రెడ్డి,అర్చకులు.

**బేగంపేట సెప్టెంబరు 16,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో నిర్వహించను న్న శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలంటూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆలయ ఈ ఓ మనోహర్ రెడ్డి ఆధ్వర్యం లోని అర్చకుల బృందం ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేసా రు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బి.రామతీర్థశర్మ,వేద పండితులు లక్ష్మీ ప్రసాద్ శర్మలు ఆహ్వానం అందించి మంత్రికి ఆశీర్వచనం చేసారు.తీర్థ ప్రసాదాలను అందజేసారు.

## సుందరీకరణ పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు ఉద్యానవనాల్లో చేపడుతున్న సుందరీకరణ పనులను మంగళవారం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఎమ్మెల్యే కాలనీలోని ట్రీపార్క్, దండు శివరామరాజు పార్క్, విజయ కో–ఆపరేటివ్ సొసైటీ పార్క్‌తో జూబ్లీహిల్స్‌లోని మరో ఉద్యానవనాన్ని ఉద్యానవనాల అధికారులు, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి ఆయన పరిశీ లించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి వాటి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. పచ్చధనాన్ని పెంపొందించడం, ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించడం, ఉద్యానవనాలను మరింత ఆకర్షణీయం గా మార్చడంతోపాటు పార్కులకు వచ్చే వారికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు వీటిని తీర్చిదిద్దుతున్నట్లు అనురాగ్‌జయంతి తెలిపారు.

## బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి



బిజెపి మైనార్టీ మోర్చ అధ్యక్షులు జగ్‌మోహన్ సింగ్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**చార్మినార్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన జగ్‌మోహన్ సింగ్‌ను రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,మైనార్టీ మోర్చ నాయకులు అప్సర్ పాషా,ఇదాయత్ అలీ, భరత్ బల్వీర్ సింగ్,జోగిందర్ సింగ్,నఖత్ ఫాతిమా,రెహ్మాత్ అలీలు కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయంలోనే దేశం అన్ని రంగాలలో ను ఎంతగానో అభివృద్ధి సాధించిందని తెలిపారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాతబస్తీలో దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్,కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్,కాంగ్రెస్ నాయకులు కలిశారు.దసరా సందర్భంగా పాతబస్తీలోని రాజన్న బావి,కందికల్‌గేట్ శ్రీ సరస్వతి విద్యా మందిరంలో బతుకమ్మ వేడుకలుజరగనున్నందున అన్ని ఏర్పాట్లు చేయాలని,పాతబస్తీలో కొత్త రహదారులు నిర్మించాలని జోనల్ కమిషనర్‌ను కోరామని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ తెలిపారు.పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మియాపూర్ డిపోలో గుండెపోటుతో కండక్టర్ మృతి

**హైదరాబాద్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:**

మియాపూర్ డిపోలో విషాదం నెలకొంది. ఓ కండక్టర్ గుండెపోటు తో ప్రాణాలు కోల్పోయాడు. కండక్టర్ మృతి పట్ల తోటి ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. పందరి అనే వ్యక్తి మియాపూర్ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇవాళ ఉదయం డ్యూటీకి వచ్చిన పందరి.. వాష్‌రూమ్‌కు వెళ్లాడు. అక్కడే కుప్పకూలిపోయాడు. పందరిని గమనించిన తోటి ఉద్యోగులు.. ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుతో కండక్టర్ ప్రాణాలు కోల్పోయి నట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో డిపోలో విషాదఛాయలు అలుముకున్నాయి.పొద్దున్నే డ్యూటీకి వచ్చిన పందరి.. తమతో మాట్లాడి వాష్‌రూమ్‌కు వెళ్లొస్తా అని చెప్పిన కొద్ది నిమిషాలకే విగతజీవిగా మారడంతో తోటి ఉద్యోగులు షాక్ అయ్యారు. యువకు డైన పందరి కళ్ళముందే మృత్యువాత పడటం చూసి సీనియర్ ఉద్యోగులు కన్నీరు పెట్టుకున్నారు.

# తెలంగాణ సాంస్కృతిక శాఖలో కుల వివక్ష

**-ప్రస్తుత డైరెక్టర్‌ను మార్చి ఐఏఎస్ అధికారిని నియమించాలి**

**-తెలంగాణ జానపద కళాకారుల ఐక్య వేదిక**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని చిందు యక్షగాన, గుస్సాడీ, డప్పు కళాకారు లు జాతీయస్థాయిలో గుర్తింపు పొందినా తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్క ృతిశాఖ శాఖ కులవివక్షతో వారిని చిన్నచూ పు చూస్తున్నదని తెలంగాణ జానపద కళాకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి శ్రవణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దం హిమగిరి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కనక సుదర్శన్ తెలిపారు. తెలంగాణ లో 66 కళా రూపాలు ఉన్నా భా షా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామి డి హరికృష్ణ వ్యవహారంతో కాన్ని కళారూపాలు అంతరిం చిపోయేలా ఉన్నాయని ఆరోపించారు. పెన్షన్లు ప్లాట్ల అడిడిగినందుకే గుస్సాడీ నృత్య కళాకారుడు పద్మశ్రీ గ్రహీత కనకరాజును డైరెక్టర్ అవమానించారన్నారు. అంతేగాక, కళాకారుల బడ్జెట్‌ను సినిమారంగం వాళ్లకు కేటాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ సోమా జి గూడ ప్రెస్ క్లబ్‌లో వారు మీడియాతో మాట్లాడారు. నిజమైన కళాకా రులకు అవకాశం ఇవ్వకుండా ప్రవృత్తి కళాకారుల ప్రదర్శనలకు డైరెక్టర్ అనుమతిస్తున్నారని, పంజాబి కళారూపాన్ని తీసుకొచ్చి తెలంగాణ కళాకారులను అవమానించారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలోని జానపద కళాకారులకు ప్రదర్శన ఇచ్చిన 15రోజుల్లోపే రూ.5వేల పారితోషికం వెంటనే చెల్లించాలని, చనిపో యిన ప్రతి కళాకారుడి కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్రే షియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని కళారూపా లకు, కళాకారులకు సమన్యాయం దక్కాలంటే వెంటనే డైరెక్టర్ హరికృష్ణను బదిలీ చేసి, ఐఎఎస్ అధికారిని నియ మిం చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఐక్యవేదిక ఉపాధ్యక్షులు బండి రమేశ్ కార్యవర్గ సభ్యులు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న శ్రవణ్‌కుమార్,హిమగిరి, సుదర్శన్ తదితరులు

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని వాడవాడలా నిర్వహించండి

**బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు**

**హైదరాబాద్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీన బుధవారం వాడవాడలా ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు పిలుపునిచ్చారు. మంగళ వారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించలేదని. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. ప్రజలు జాతీయ జెండాలను ఎగురవేసి తమ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిం చుకోవాలని సూచించారు. విమోచన దినోత్సవం సందర్భంగా సికింద్రా బాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నా థ్‌సింగ్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. నిజాం, రజాకార్ల అణచివేత పాలనలో ప్రజలకు భద్రత లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్స వాన్ని అధికారికంగా ఎందుకు జరుపుకోవడం లేదో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఓట్ల కోసం, అధికారం కోసం ఎంఐఎంకు భయప డి అధికారికంగా విమోచన దినోత్సవాన్ని జరపడం లేదని ఆయన విమర్శించారు. చరిత్రను గుర్తు చేసుకుంటూ భారత దేశంకు ఆగష్టు 15, 1947న స్వాతంత్యం పొందినప్పటికీ, తెలంగాణ విముక్తి కోసం సెప్టెంబర్ 19, 1948 వరకు వేచి ఉండాల్సి వచ్చిందని, మరో 13 నెలలు నిజాం నియంత్రణలో ఉందని ఆయన అన్నారు. రజాకార్ల పాల నలో స్వేచ్ఛ, సమానత్వం పూర్తిగా నాశనం చేయబడ్డాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే తెలంగాణ విమోచన దినోత్సవంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎడెల్లి అజయ్ కుమార్, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, వై.అమృత. పార్టీ నేతలు ఎ.సూర్యప్రకాష్ సింగ్, కన్నె రమేష్ యాదవ్, శ్యామ్‌రాజ్, పందిల్ల ప్రసాద్, ఎక్కాల కన్నా, కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి నగర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు

## మంత్రులను కలిసిన విద్యార్థులు, రాజకీయ పార్టీ నాయకులు

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

కార్పొరేట్ విద్య, వైద్యాన్ని ప్రజలు ఉచితంగా అందించాలని కోరుతూ విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యెచ్చు సునీల్ పలువురు మంత్రులను కోరారు. బంజారాహిల్స్‌లోని మంత్రుల ప్రాంగణ సముదాయంలో రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాశ్, రాష్ట్ర మంత్రులు కోమ టిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబులను మర్యాదపూర్వకంగా కలిసి వారికి వినతిపత్రం అందిం చారు. మంత్రి వర్గంలో చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని మంత్రులను కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో యువ జన విభాగం అధ్యక్షుడు గోకికరు అనీల్, ఎడ్ల సురేష్, మాధవ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి వెంకటరెడ్డితో విద్యార్థుల రాజకీయ పార్టీ నాయకులు.

# కొడుకును హత్య చేసిన కేసులో తండ్రి అరెస్ట్

**చార్మినార్,సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ నూరినగర్‌లో అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న మూడు సంవత్సరాల వయస్సు గల సొంత కన్న కొడుకును హత్య చేసి మూసీనదిలో పడి వేసిన ఓ తండ్రిని బండ్లగూడ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈకేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం చాంద్రాయణగుట్ట సిపి సుధాకర్,బండ్లగూడ సిఐ దేవేందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.పాతబస్తీ నూరి నగర్‌కు చెందిన మహ్మద్ అక్బర్ (37) బండిపై కూరగా యల వ్యాపారాం చేస్తున్నాడు.భార్య సనాబేగం,ఇద్దరు కొడుకులతో కలిసి నూరినగర్‌లో నివాసం ఉంటున్నాడు. మహ్మద్ అక్బర్ చిన్న కుమారుడైన మహ్మద్ అనాస్ (3) గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నాడు.ఈ విషయంలో భార్య భర్తల మధ్య తరచుగా గొడవ జరుగుతుండేది.కాగా నిలోఫర్ ఆసుపత్రిలో కేర్‌టేకర్‌గా పని చేస్తున్న మహ్మద్ అక్బర్ భార్య సనాబే గం ఈ నెల 12వ తేదీ రాత్రి ఆసుపత్రికి డ్యూటికి వెళ్లింది.తండ్రి మహ్మద్ అక్బర్ తెల్లవారు జామున గాఢ నిద్రలో ఉన్న చిన్న కుమారుడైన అనాస్‌ను దిండుతో ఊపిరాడకుండ చేయటంతో మృతి చెందాడు.కొడుకు మృ త దేహాన్ని సంచిలో పెట్టుకుని ద్విచక్ర వాహనంపై వెళ్లి అఫ్జల్‌గంజ్ సమీపంలో ఉన్న నయాపూల్ మూసినదిలో పడ వేశాడు.నా చిన్న కుమారుడు అనాస్ కనిపించటం లేదంటూ బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో అక్బర్ భార్య సనాబేగం ఈ నెల 13వ తేదీన ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి టివి ఫుటేజ్‌లను పరిశీలించారు.మహ్మద్ అక్బర్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న చిన్న కొడుకు అనాస్‌ను తానే హత్య చేశానని పోలీసుల విచారణలో అక్బర్ ఒప్పుకున్నాడు.పోలీసులు మహ్మద్ అక్బర్‌పై కేసు నమోదు చేసుకుని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మూసీనదిలో పడి వేసిన అనాస్ మృత దేహం కోసం పోలీసులు గాలిస్తున్నా ఇంత వరకు లభ్యం కాలేదు.కాగా మహ్మద్ అక్బర్‌పై నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు ఉందని పోలీసులు వెల్లడించారు.ఈ విలేకర్ల సమావేశంలో బండ్లగూడ పోలీస్ స్టేషన్ డిఐ శ్రీనివాసరావు,ఎస్ఐ బి. సుభాష్ పాల్గొన్నారు.



కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్న చాంద్రాయణగుట్ట ఏసిపి సుధాకర్

| పోలీసు అధికారి పేరు | ప్రస్తుతం | పోస్టింగ్ |
|---|---|---|
| 1.శ్రీనివాస్ రెడ్డి దొంతిరెడ్డి | దోమలగూడ | ఎస్‌బి |
| 2.మహ్మద్ అమ్జద్ అలీ | ఎస్‌బి | దోమలగూడ |
| 3.బి. జగదీశ్వర్ రావు | నల్లకుంట | ఎస్‌బి |
| 4.మారుతి ప్రసాద్ | సిటిసి | నల్లకుంట |
| 5. చంద్ర శేఖర్ ఉత్తరపల్లి | నారాయణగూడ | టాస్క్‌ఫోర్స్ |
| 6. ఎం.సైదేశ్వర్ | ఎస్‌బి | నారాయణగూడ |
| 7. పరశురాం కుక్కడపు | మహంకాళి | సిటిసి |
| 8. రమేష్ గౌడ్ కలాల | చిక్కడపల్లి | మహంకాళి |
| 9. శ్రీను చప్పిడి | బొల్లారం | సిడబ్ల్యుఎస్ |
| 10.రవి కుమార్ కమల | ఎస్‌బి | బొల్లారం |
| 11.చంద్ర శేఖర్ కమతం | చార్మినార్ | డిడి సిసిఎస్ |
| 12. ఆకుల రమేష్ | సిట్ | చార్మినార్ |
| 13.రవీందర్ రాచకొండ | మీర్‌చౌక్ | ఎస్‌బి |
| 14.సురేష్ కుమార్ బోడసింగి | ఎస్‌బి | మీర్‌చౌక్ |
| 15. ఆది రెడ్డి కోడిపాల | ఫలక్‌నుమా | టాస్క్‌ఫోర్స్ |
| 16. సీతయ్య ఆరుకొండ | ఎస్‌బి | ఫలక్‌నుమా |
| 17. సాతాని రాఘవేంద్ర | టాస్క్‌ఫోర్స్ | ఎస్‌బి |
| 18. నాగార్జున అల్లె | టాస్క్‌ఫోర్స్ | చార్మినార్ డిఐ |
| 19. సూర్యనారాయణ కాసర్ల | వుమెన్ పిఎస్ | ఓయు |
| 20.విక్రమ్ సింగ్ బొందేలి | లేక్ పిఎస్ | డబ్ల్యుపిఎస్ |
| 21.శ్రీనివాసరావు వెన్నమల్ల | వుమెన్ పిఎస్ | లేక్ స్టేషన్ డిఐ |
| 22. సునీత సర్వే | యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ | డబ్ల్యుపిఎస్ |
| 23.శ్రీనివాసులు చింతకింది | చిలకలగూడ ట్రాఫిక్ | గోపాలపురం డిఐ |
| 24. జగన్ రెడ్డి బత్తుల | సంతోష్‌నగర్ | చిలకలగూడ ట్రాఫిక్ |
| 25 అంజయ్య పోలంపల్లి | కుల్సుంపుర ట్రాఫిక్ | గోల్కొండ డిఐ |
| 26.రాజేంద్ర ప్రసాద్ ముస్తీ | గోల్కొండ డిఐ | కుల్సుంపుర ట్రాఫిక్ |
| 27.వీరాశం మెతుకు | చిక్కడపల్లి ట్రాఫిక్ | బేగంబజార్ డిఐ |
| 28.కె.ఏడుకొండలు | బేగంబజార్ డిఐ | చిక్కడపల్లి ట్రాఫిక్ |
| 29.శ్రీనివాస్ అష్టారి | కాచిగూడ ట్రాఫిక్ | మధురానగర్ డిఐ |
| 30.వీర కౌశిక్ బొజ్జనబోయిన | గోపాలపురం డిఐ | కాచిగూడ ట్రాఫిక్ |
| 31.శ్రీను జెరుపుల | చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ | మాదన్నపేట డిఐ |
| 32. దాసు మక్తగూడెం | మాదన్నపేట డిఐ | చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ |
| 33. రవి కుమార్ లంకాల | ట్రాఫిక్స్ అబిడ్స్ | సైదాబాద్ డిఐ |
| 34.రవి కుమార్ బొబ్బిలిగామ | మధురానగర్ | అబిడ్స్ ట్రాఫిక్ |
| 35. రామ్ బాబు | సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ | మెహదీపట్నం డిఐ |
| 36.బాలకృష్ణ గౌటే | మెహదీపట్నం డిఐ | సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ |
| 37. మధు బాబు లోకదాస్ | తిరుమలగిరి ట్రాఫిక్ | చిలకలగూడ డిఐ |
| 38.సర్దార్ నాయక్ విశ్వావత్ | బోయిన్‌పల్లి డిఐ | తిరుమలగిరి ట్రాఫిక్ |
| 39. నయీముద్దీన్ | మీర్‌చౌక్ ట్రాఫిక్ | రెయిన్‌బజార్ డిఐ |
| 40. మంగత్ వి.మధన్ లాల్ | రెయిన్‌బజార్ డిఐ | మీర్‌చౌక్ ట్రాఫిక్ |
| 41.ఎంఎన్ ఆనంద్ కుమార్ | సైదాబాద్ డిఐ | బోయిన్‌పల్లి డిఐ |
| 42.సుధాకర్ రావు చందా | ఓయు ట్రాఫిక్ | దోమల్‌గూడ డిఐ |
| 43.మల్లేశం మేళసంగం | దోమలగూడ ట్రాఫిక్ | కాచిగూడ డిఐ |
| 44.సైదులు పొట్టేపంగు | చార్మినార్ డిఐ | ఎస్‌బి |
| 45.సైదయ్య నిమ్మల | ఐఎస్ సదన్ డిఐ | ఫలక్‌నుమా ట్రాఫిక్ |
| 46.కరుణ కుమార్ నకిరేకంటి | ఫలక్‌నుమా ట్రాఫిక్ | ఐఎస్ సదన్ డిఐ |
| 47. మహేందర్ రెడ్డి జక్కిడి | సిఎస్‌డబ్ల్యు | సంతోష్‌నగర్ డిఐ |
| 48. కె. రఘు కుమార్ | కాచిగూడ డిఐ | మల్టీజోన్ -2 |
| 49. జి. శేఖర్ రెడ్డి | ఐటి సెల్ | మల్టీజోన్ -2 |
| 50. భూపాల్ గౌడ్ బుడిగే | చాదర్‌ఘాట్ డిఐ | మల్టీజోన్ -2 |

## సిఎం సహాయ నిధితో పేదలకు కార్పొరేట్ వైద్యం

**: ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**



రవికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

**నార్సింగి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** సీఎం సహాయ నిధితో పేద ప్రజలు కార్పొరేట్ వైద్యం పొందుతున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవా రం బండ్లగూడ కార్పొరేషన్ పీరంచెరువు ప్రాంతానికి చెందిన కొప్పుల రవికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ రూ.2.లక్షల సీఎం స్పెషల్ రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదల కు సంక్షేమ ఫలాలు అందడం పెరిగిందన్నారు. ముఖ్యం గా సీఎం సహాయ నిధి డబ్బులతో పేద ప్రజలు పెద్ద ఆసుపత్రులకు వెళ్లి ప్రాణాంతకమైన వ్యాధులను సైతం నయం చేయించుకుంటున్నారన్నారు. గతంలో పెద్ద రోగా లు వచ్చిన పేద ప్రజలు డబ్బులు లేక ప్రాణాలే వదిలే వారని, ఇప్పుడు ప్రతీ పేదవాడి ప్రాణంను నిలిపేందుకు ఎన్ని డబ్బులైనా ఖర్చు పెడుతూ ప్రాణాలను నిలుపడం జరుగుతుందన్నారు. సీఎం సహాయ నిధికి వేగంగా డబ్బులు అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలుపుతున్నామని ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ఈ కార్య క్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు టి.ప్రేమ్ కుమార్, సాధిక్, నాయకులు ఎ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు బి.శ్రీ నివాస్, ఎ.శ్రీనివాస్, శంక్, సుదర్శన్, లక్ష్మణ్, శ్రీనివాస్, కె.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాసభారతీయులు తెలుగుభాషాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

**-సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య వెలుదండ నిత్యాందరావు**



డాక్టర్ బూరుగుపల్లి వ్యాసకృష్ణ, రాధ(ఉగండ)లను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** వంశీ ఇంటర్నే షనల్ ఆధ్వర్యంలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా పద్నాల్గవ అమెరికా తెలుగు సాహిత్య సదస్సులో పాల్గొని మొట్టమొదటిసారి అమెరికాలో పలు ప్రాంతాలు సందర్శించిన డాక్టర్ బూరుగుపల్లి వ్యాసకృష్ణ, రాధ(ఉగండ)కు ఆత్మీయ సత్కార కార్యక్రమం మంగళవా రం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కళావేదికలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సురవరం ప్రతాం రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఆచార్య వెలుదండ నిత్యాందరావు హాజరై వ్యాసకృష్ణ, రాధలను సత్కరించి అభినందించారు. వంశీ సంస్థల అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి నిర్వహణలో జరిగిన కార్యక్ర మంలో వంశీ మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎం.ఉషశ్రీచే నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమం అందరిని అలరించింది. వయోలిన్‌పై పి.మురళీధర్‌రావు, మృదంగంపై దుర్గాకుమార్ వాద్యసహకారం అందించారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి బస్తీబాట

**: ఎస్ఈ శ్రీరామ్ మోహన్**

**అత్తాపూర్ సెప్టెంబరు15 ,ప్రభాతవార్త :**

క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం బస్తి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాజేంద్రనగర్ వి ద్యుత్ సర్కిల్ సూపర్ అండ్ టెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ) శ్రీరామ్మోహన్ తెలిపారు. మంగళవారం టిజిఎస్పిడిసి ఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి ఆదేశాల మేరకు రా జేంద్రనగర్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ డిఎస్ మోహన్ బస్తీబాట కార్యక్రమంలో భాగంగా రాజేంద్ర నగర్ సెక్షన్‌లో డివిజనల్ ఇంజనీర్ పి రత్నాకర్ రావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జి సత్యనారాయణ, సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ లతో కలిసి బుద్వేల్ గ్రామంలో సాయి కృష్ణ కాలనీలో పర్యటించి విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకుని పరి ష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీరామ్ మోహ న్, డి ఈ రత్నాకర్ రావు లు మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడ మే తమ సంస్థ యొక్క ముఖ్య ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజనల్ డిఈ పి. రత్నాకర్ రావు , సబ్ డివిజన్ ఏడిఈ జి. సత్యనారాయ ణ , సెక్షన్ ఏఈ డి. దుర్గా ప్రసాద్ , సిబ్బంది గ్రామ పెద్దలు కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో హనుమాన్ ఆలయాన్ని ఢీకొట్టిన ట్యాంకర్

**తప్పిన పెను ప్రమాదం .. ఒకరికి గాయాలు**

**ఉప్పల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎన్‌జిఆర్ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం ప్రహరి గోడను ఒక ట్యాంకర్ ఢీకొట్టి ఒకరు తీవ్ర గాయాలకు గురైయ్యారు. మంగళవారం ఉదయం ఉప్పల్‌లో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్‌లోని ఎన్‌జీఆర్ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనే యస్వామి ఆలయం వద్ద మంగళవారం ఉదయం హబ్సి గూడ నుంచి వస్తున్న సెప్టిక్ ట్యాంకర్ వేగంగా వచ్చి ముం దు బాగంలో ఢీకొట్టింది. దీంతో ముందు బాగంలో ఉన్న గది, ఇతర నిర్మాణాలు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. అప్పటికే పూజలలో ఉన్న భక్తులు గమనించి గాయపడిన డ్రైవర్ కుమార్‌ను బయటికి తీసి ఆసుపత్రికి తరలించారు. గత రెండేళ్ల క్రితం కూడ ఇదే ఆలయం వద్ద ఒక లారీ ఆలయం ప్రధాన గుడిని ఢీకొట్టింది. దీంతో ఆలయం పాక్షికంగా ధ్వంసం కాగా పూర్తిగా తొలగించి కొత్త నిర్మాణం చేశారు. గాయపడిన డ్రైవర్ కుమార్‌ను ఆసుపత్రికి తరలించి ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

**ఉప్పల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :**

రామంతాపూర్‌లో విద్యుత్ షాక్‌తో ఒక కాంట్రాక్ట్ కార్మికు డు దుర్మరణం చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ గణేష్‌నగర్‌లో మంగళ వారం మధ్యాహ్నం 2.30 గంటలకు కాంట్రాక్ట్ కార్మికుడు బి.సావియా (47) మరికొందరు ఉద్యోగులతో కలిసి అక్కడికి వెళ్లారు. అక్కడ విద్యుత్ స్థంభం ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలకు గురైయ్యాడు. వెంటనే స్థానికులు అతనిని మ్యాట్రిక్స్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గణేష్‌నగర్‌లో ఒక వ్యక్తి ఇంటి ముం దు విద్యుత్ తీగలు సరిచేందుకు ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఒప్పుకున్న రూ.కోటి ఇవ్వనందుకే హత్య

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వకుండా మోసం చేసి తనను పనిలోంచి తీశాడనే కక్షతో ధనరాజ్ అనే నిందితుడు శ్రీనివాసరెడ్డి తో గతంలో వైరం కలిగి ఉన్న మరో బాధితుడు బేబీ రామేని సంతోష్ కుమార్ తో తన యొక్క బాధను ధనరాజ్ వెళ్లగ క్కాడు. డబ్బులు ఇవ్వమంటే శ్రీనివాసరెడ్డి తనను చంపాలని పథకం వేశాడని సంతోష్ కుమార్ కు నిందితుడు ధనరాజ్ తెలుపడంతో అప్పటికే శ్రీనివాసరెడ్డి పై కక్ష ఉన్న సంతోష్ కుమార్ సైతం శ్రీనివాస్ రెడ్డిని ముందుగానే అంతం చేద్దామని నేను అందుకు సహకరిస్తారని సంతోష్ కుమార్ ధనరాజుకు మద్దతు పలికాడు. కాగా మీర్జాలగూడలో నివాస ముంటున్న బార్బర్ డిసౌజ డేనియల్ కు సైతం తన యొక్క కక్షను జరిగిన మోసాన్ని వివరించడంతో డిసవ్జా సైతం శ్రీనివాస్ రెడ్డిని హత్య చేయడానికి తన పూర్తి సహకారం అందిస్తానని వాగ్దానం చేశాడు. ఈ క్రమంలో సెప్టెంబర్ 2 వ తేదీ, సెప్టెంబర్ 6, సెప్టెంబర్ 9 తేదీల్లో శ్రీనివాస్ రెడ్డిని హత్య చేయడానికి గాను శ్రీనివాస్ రెడ్డి కార్యాలయానికి ముగ్గురు నిందితులు రెక్కి నిర్వహించారు. మూడుసార్లు వెళ్లినప్పటికీ శ్రీని వాస్ రెడ్డి అందుబాటులోకి రాలేదు. చివరగా సెప్టెంబర్ 12 ఆదివారం మధ్యాహ్నం సైతం కార్యాలయానికి వచ్చినప్పటికీ తాళం వేసి కనిపించిం ది. అదే రోజు సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో మళ్లీ అతిగా మద్యం సేవించి , సమీపంలో చికెన్ షాప్ లో గల కత్తిని బలవంతంగా లాక్కొని ముగ్గురు నిందితులు మృతుడు శ్రీనివాస్ రెడ్డి కార్యాలయానికి వచ్చారు. అప్పుడే కార్యాలయానికి తాళం వేసి శ్రీనివాస్ రెడ్డి బయటకు వెళ్తుండగా ఏ వన్ నిందితుడైన ధనరాజ్, తన వెంట స్కూటర్ డిక్కీలో తెచ్చుకున్న కత్తిని బయటకు తీసి శ్రీనివాస్ రెడ్డిని వెనక నుండి పట్టుకొని గొంతు పై కోశాడు, రెండవ నిందితుడు థిస్ సౌజన్య డేనియల్ ధనరాజ్ చేతిలో ఉన్న కత్తిని లాక్కొని మెడపై గొంతుపై తలపై అనేక కత్తిపోట్లు వేశాడు. దీంతో శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. శ్రీనివాస్ రెడ్డిని అతి దారుణంగా హత్య చేసిన ముగ్గురు పారిపోతుండగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద కుషాయిగూడ పోలీసులు అరెస్టు చేశారు. అర్చకు గల కారణాలు రాబట్టడానికి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశానుసారం మల్కాజిగిరి జోన్ డిసిపి పద్మజ, అడిషనల్ డిసిపి ఎన్ .వెంకటరమణ, కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యం లో కుషాయిగూడ ఎస్హెచ్ఓ ఇన్స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి, క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నేతృత్వంలోని బృందాలుగా ఏర్పడి చాకచక్యంగా నిందితు ల నుండి సమాచారాన్ని రాబట్టి హత్యకు గల కారణాలను వెలికి తీశారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద గల సెల్ఫో న్లు హత్యకు ఉపయోగించిన కత్తి ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకు న్నారు. ఈ దర్యాప్తులో ముమ్మరంగా కృషిచేసిన టెల్ భాస్కర్ రెడ్డి, క్రైమ్ డిఐ వెంకటేశ్వర్లు తోపాటు సబ్ ఇన్స్పెక్టర్ లందరినీ ఉన్నతాధికారులు అభినందించారు. వారికి తగిన గుర్తింపు లభిస్తుందని కుషాయిగూడ ఏసిపి వెంకట్రెడ్డి స్పష్టం చేశారు.

## నగరానికి మరో పాస్‌పోర్టు కేంద్రం అవసరం

(మొదటి పేజీ తరువాయి)

టూరిజం కోసం ఎక్కువగా పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేస్తున్నారని, దేశ వ్యాప్తంగా చూస్తే తెలంగాణలోనే ఎక్కువగా పాస్‌పోర్టు దరఖాస్తులు ఉంటున్నాయన్నారు. ముఖ్యంగా నగర ప్రజలు మూడు పాస్‌పోర్టు సేవా సెంటర్లు సరిపోవడం లేదన్నారు. నగరం రోజురోజుకు విస్తరిస్తుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరో సేవా కేంద్రాన్ని ఏరా ్పటు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో పాస్‌పోర్టు కోసం నెలల తరబడి నిరీక్షించ వలసి వచ్చేదని, కానీ నేడు ఆ సరిస్థితి లేదన్నారు. పాస్‌పోర్టు వెరిఫికేషన్ ప్రక్రియను కేవలం 3రోజుల్లోనే పూర్తిచేస్తూ తెలంగాణ పోలీసులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శనంగా నిలుస్తున్నారని తెలిపారు. నూతన పాస్‌పోర్టుల జారీలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ–పాస్‌పోర్టులు సైతం నేడు ఛలామణిలోకి వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పాస్‌పోర్టు సేవా కేంద్రాలను అధునాతన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ముందుకు వచ్చిందని, అందులో భాగంగా నగరంలో ఉన్న పాస్‌పోర్టు సేవా కేంద్రాలను టిసిఎస్ భాగస్వామ్యంతో ఆధునీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ పాస్‌పోర్టు అధికారి శ్రీనివాస్,తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి, పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, రీజనల్ పాస్‌పోర్టు అధికారి స్నేహజ తదితరులు పాల్గొన్నారు.

## నేడే పికెట్ పార్కులో అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ



పికెట్‌లో కోట్లాధి రూపాయల వ్యయంతో నిర్మించిన హటల్ బిహారి వాజ్‌పేయ్ పార్కును పరిశీలిస్తున్న బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ,మాజీ విపి రామక్రిష్ణ తదితరులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్ సమీపంలోఉన్న 7 ఎకరాల విస్తీర్ణంలో కోట్లాధి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అటల్ బిహారి వాజ్‌పేయి పార్కును అన్ని హంగులతో ఏర్పాటు చేశారు. ఈ పార్కులో ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారి వాజ్ పేయ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ పార్కును, అటల్ బిహారి వాజ్ పేయ్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వన్షీ, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ, హెల్త్ సూపరిండెంట్ ఎం.దేవేందర్, ఛీఫ్ ఇంజనీర్ సి.హెచ్.ఉమా శంకర్, జలమండలి సూపరిండెంట్ రాజ్‌కుమార్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అడ్డగుట్టను చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలి : లింగాని ప్రసన్న



పారిశుద్ధ్య సిబ్బందికి సేఫ్టీ కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

**అడ్డగుట్ట,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌ను చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ్య సిబ్బంది, బస్తీ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం అడ్డగుట్ట కార్పోరేటర్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య సిబ్బందికి సేఫ్టీ కిట్లను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ చెత్త రహిత సమాజం కోసం పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పిజెఆర్ నగర్, ఎల్లమ్మబండలో కార్పొరేటర్ పర్యటన



పరిసరాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీలలో డ్రైనేజీ, పారిశుధ్యానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీలోని డ్రైనేజ్ లైన్స్‌కు సంబంధించి అవసమైన బడ్జెట్‌ను ఎస్టీమషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆదేశించారు. కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్‌ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది. మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్ల మీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య, ఎంటమాలజి, వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జి.రవి, భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ హిల్స్ రోడ్డు మీద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయండి



ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందిస్తున్న సంఘం సభ్యులు

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

కూకట్‌పల్లిలోని గ్రీన్ హిల్స్ రోడ్డులో గల బహుల అంతస్తుల సముదాయలైన రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్, మెరినా స్కై, రేయిన్బో విస్టా పేస్ 1 సంఘాలు సంయుక్తంగా కూకట్‌పల్లి శాసనసభ్యులు మాదవరం కృష్ణారావుని మంగళవారం కలిసి తమ ప్రధాన సమస్య గ్రీన్ హిల్స్ రోడ్డు మీద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయించవలసినదిగా కోరారు. దాదాపు 15 వేల మంది నివసిస్తున్న ఈ సముదాయాల నుండి ఇందులో ఉపాది కోసం రోజు వచ్చే 3వేల పైచిలుకు మహిళలు నిత్యం వేల సంఖ్యలో రోడ్డుకు అటువైపు వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారనీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రానున్న కాలంలో కొత్తగా రాబోయే సముదాయల ద్వారా వేల సంఖ్యలో నివాసాలు రాబోతున్న తరుణంలో పాదచారులకు ప్రదాన సమస్యకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుచేయించి రంగదాముని మార్గం నుండి మాధాపూర్‌కు ఫ్లై ఓవర్ నిర్మాణానికి కూడా ప్రయత్నంచేసి శాశ్వత పరిష్కారం చూపమని బండి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మూడు సముదాయాల సంఘాల సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సముదాయాల సభ్యులు టి.సత్యనారాయణరెడ్డి, ఓంకార్ రెడ్డి, రామారావు, రామ్ తిలక్, సుమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో మాజీ నక్సలైట్ అరెస్ట్

**అడ్డగుట్ట,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** వికలాంగులతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు విధి నిర్వాహనలో ఉన్న కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్న మాజీ నక్సలైట్‌ను అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్టలోని మారేడ్‌పల్లి తహశీల్ కార్యాలయం ముందు నివాసం ఉంటున్న మాజీ నక్సలైట్ తిరుమల్ రావు (50) అనే వ్యక్తి జనజీవన స్రవంతిలో చేరి కొన్ని సంవత్సరాల నుంచి ఎమ్మార్వో కార్యాలయం వద్ద జిరాక్స్, స్టేషనరీ వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 15న వికలాంగులకు ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్లను పెంచాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసేందుకు కార్యాలయం వద్దకు వచ్చి మరి కొంత మంది రాక కోసం కార్యాలయం ముందు ఉన్న తిరుమల్ రావు జిరాక్స్ సెంటర్ ముందు వేచి ఉన్నారు. తన జిరాక్స్ సెంటర్ నుంచి వెళ్లి పోవాలని తిరుమల్ రావు వికలాంగులను బూతు మాటలతో తిడుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. వెంటనే వారు 100కు డయల్ చేశారు.దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని తెలుసుకుంటుండగా విధి నిర్వాహనలో ఉన్న కానిస్టేబుల్ విధులకు ఆటంకపరుస్తూ చేయి చేసుకున్నాడు. వారి ఫిర్యాదు మేరకు తిరుమల్ రావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ కిరణ్ కుమార్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## మహానుభావుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య : బండారు దత్తాత్రేయ



పురస్కారగ్రహీతలతో బండారు దత్తాత్రేయ, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు, రాఘవ. వెంకటేశ్వర్లు, చారి తదితర అతిథులు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** ప్రతీవ్యక్తి తాను అనుకున్న పనిని, లక్ష్యాన్ని ప్రేమిస్తే తప్పక విజయం సాధించినట్లేనని మోక్షగుండం విశ్వేశ్వరయ్య సందేశమిచ్చారని హర్యానా మాజీ గవర్నరు, కేంద్ర మాజీమంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. ఇంజనీరింగ్ నైపుణ్యంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇంజనీర్ భారతరత్న విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. ఉభయ తెలుగురాష్ట్రాలకు ఆయన విశేషసేవలు, విశాఖ నౌకాశ్రమ నిర్మాణం, ముఖ్యంగా 1809లో అప్పటి నిజాం నవాబు ఆహ్వానం మేరకు హైదరాబాద్‌కు వచ్చి వరద నివారణకు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నిర్మింపజేశారని, ఆయన పుణ్యమానని నేటికీ హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీరుస్తున్నవి ఈరెండేనని దత్తాత్రేయ గుర్తుచేశారు. విశ్వేశ్వరయ్య కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 1955లో అత్యున్నత ప్రతిష్టాత్మక భారతరత్నతో సత్కరించి గౌరవించిందని చెప్పారు. ఈరోజు వివిధరంగాల్లో విశేషసేవలందిస్తున్న ఇంజనీర్లకు ఆయన స్మారక పురస్కారాలు అందించడం హర్షదాయకమని సంస్థ కార్యవర్గాన్ని ప్రశంసించారు. మెగాసిటీ నవకళావేదిక ఆధ్వర్యంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతిని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో విశ్వేశ్వరయ్య స్మారక అవార్డుల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు నేతృత్వంలో, కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవ, సాయినాథ్, ఆర్. సాయికుమార్ పర్యవేక్షణ, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ, విశిష్ట అతిథులు ఇ.వెంకటేశ్వర్లు, సిహెచ్.రఘురామారావు, కె.ఈశ్వర్‌చారి తదితరులతో కలిసి వివిధరంగాల్లో విశేష కృషిచేస్తున్న 30మంది ఇంజనీర్లను ఘనంగా సత్కరించి విశ్వేశ్వరయ్య స్మారక అవార్డులు-2025 ప్రదానంచేసి వారి సేవలను ప్రశంసించి అభినందించారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి : బద్దం మహిపాల్ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి తెలంగాణ కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, కార్వాన్ బిజెపి ఇన్ చార్జ్ ఠాకూర్ అమర్ సింగ్.

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** నిజాం నిరంకుశ పాలనలో రజాకర్ల అరాచకాలకు అడ్డుకట్ట వేసి తెలంగాణ ప్రజలను విముక్తి చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందని బిజెపి తెలంగాణ కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటించడంతో అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మంగళవారం గుడిమల్కాపూర్ లోని బిజెపి కార్యాలయంలో కార్వాన్ ఇన్ చార్జ్ ఠాకూర్ అమర్ సింగ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ కుహనా లౌకికవాదంతో తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాబోయే కాలంలో గోల్కొండ కోట పై బిజెపి జెండా ఎగరవేయడంతో పాటు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తామన్నారు. బుధవారం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధికారికంగా పాల్గొంటారని తెలిపారు. తెలంగాణలోని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో నాయకులు ఇంద్రసేనారెడ్డి, యోగిరాజ్ సింగ్, పూర్ణచంద్రరావు రాజా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : పాలబిందెల శ్రీనివాస్

**నిజాంపేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న పాలబిందెల శ్రీనివాస్

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అధికారులను కోరారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21, 22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15లో వున్న స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లాల అక్రమ నిర్మాణాలపై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రజావానిలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్3 బ్లాక్ నెంబర్ 21, 22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15ను కబ్జా చేసి సర్వే నెంబర్ 274లో పత్రాలతో పర్మిషన్ తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారని అన్నారు. నిజాంపేట్‌లో ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారిందన్నారు. బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్, మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ, టౌన్ ప్లానింగ్ సరితలకు అనేక సార్లు పిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారని అన్నారు. వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పి.దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తాం : ఉప కమిషనర్ నరసింహా

**జీడిమెట్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



ఎస్.ఆర్ నాయక్ నగర్‌లో పర్యటిస్తున్న ఉప కమిషనర్ నరసింహా

ప్రజావాణిలో పారిశుధ్య పనులు, మట్టి దిబ్బలు పలు రకాల సమస్యలపై కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహకు సోమవారం ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేష చారి ప్రజావాణిలో ఫిర్యాదు చేసి, నిరసన తెలిపిన నేపద్యంలో ఉప కమిషనర్ మంగళవారం ఉదయం ఎస్సార్ నాయక్ నాయక్ విచ్చేసి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకుని, స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది వర్షాకాలం కనుక ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, జవాన్ జిలాని, చిట్యాల శివ కుమార్ కాలనీ పెద్దలు పిన్నమనేని వెంకటేశ్వరరావు, సదానంద చారి, కిషోర్, సింహాచలం, సోమేశ్వరరావు, వల్లూరు ప్రసాద్ నూకరాజు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యం



కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాబోయే ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ అన్నారు. మంగళవారం బోరబండ డివిజన్ పరిధిలోని సైట్1 కాలనీ మధురానగర్ బస్తీలల్లో స్థానిక కార్యకర్తలతో కలిసి పర్యటించి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమై ఆత్మీయంగా పలకించారు. బస్తీలలోని ప్రజలు పార్టీలకు అతీతంగా మాగంటి సునీతా గోపీనాథ్‌ను హక్కున చేర్చుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బోరబండను బంగారు బండగా తీర్చిదిద్దే దిశగా కోట్లాది రూపాలయ నిధులతో చేపట్టిన పనులను పూర్తి చేసుకున్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరువలేనివని ఆయన రుణం తీర్చుకునే సమయం వచ్చిందని తమ ఓటు హక్కుతో తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించుకుతీరుతామని అత్యధిక మెజారిటీతో సునీతా గోపీనాథ్‌ను గెలిపించుకుంటామని స్థానికులు పేర్కొన్నారు.

## హెచ్ఎఫ్‌నగర్‌లో ప్రజా సమస్యల తెలుసుకున్న కార్పొరేటర్

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పాదయాత్రలు నిర్వహించి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నామని రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని రోడ్లు, డ్రైనేజి తదితర సమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో గుర్తించిన సమస్యలకు నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలో ముగ్గురు మంత్రులతో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిగ్గుల సుమన్ (58) సుమారు 16 సంవత్సరాల క్రితం మహబూబ్ నగర్ చిన్న చింతకుంట మండలం నుండి బ్రతుకు దెరువు కోసం హైదరాబాదుకు వలస వచ్చారు. దేవరయంజాల్‌ని ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న సిగ్గుల సుమన్ మంగళవారం ఉదయం 7:50గంటల సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి పెళ్లి అయ్యి, ముగ్గురు పిల్లలు ఉన్నాట్లు సమాచారం. పోలీసుల విచారణ అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈమెరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## అంబేద్కర్ భవన్ కావాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

**నిజాంపేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏసురత్నం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దళితులకు, పేద, మధ్యతరగతి ప్రజల అవసరం నిమిత్తం అంబేద్కర్ భవన్ కావాలని దళిత హక్కుల పోరాట సమితి, భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజావానిలో సోమవారం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. ఏసు రత్నం మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 1,50,000 మంది ఎస్సీ, ఎస్సీ ఉప కులాల ప్రజలు నివసిస్తున్నారని అన్నారు. రాష్టంలో ఉన్నటువంటి ఎస్సీ కులాలవారికి 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సిలకు ఇచ్చినటువంటి ప్రభుత్వ భూములలో ఉన్నటువంటి వారికీ భూ భారతిలో పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఇందిరమ్మ ఇల్లు కూడా దళితులందరికి ఇవ్వాలని కోరారు. బాచుపల్లి మండల పరిధిలో అనేక చోట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని, ఆ భూమిలో ఎస్సీ సామజిక వర్గ పేద, మధ్యతరగతి ప్రజల కోసం అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బక్క మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఆశి యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం కులస్తులకు భవనం కల్పించండి

**నిజాంపేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



కొలను హనుమంత రెడ్డిని కలిసిన వడ్డెర కమిటీ సభ్యులు

వడ్డెర కమిటీ సభ్యులు, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మెడిటేషన్ మాస్టర్ కుంచపురము రమ ఆధ్వర్యంలో సోమవారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డిని, ఎమ్మార్వోలను కలిసి వడ్డెర సంఘం కుల భవనం కల్పించాలని కోరారు. కార్మిక విభాగం వైస్ ప్రెసిడెంట్ ఎల్లస్వామి, దండుగల స్వామి, మంజునాథ్, కొంతమంది వడ్డెర కమిటీ సభ్యులు కలిసి హనుమంత్ రెడ్డిని వడ్డెర కుల భవనం కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన హనుమంత్ రెడ్డి వెంటనే ఎమ్మార్వోకి కాల్ చేసి చెప్పడం జరిగింది. తర్వాత కమిటీ సభ్యులకు ఎమ్మార్వోని కలవమని చెప్పడం జరిగింది. ఎమ్మార్వోని కూడా కలవడం జరిగిందని రమ తెలిపారు. ఎమ్మార్వో కూడా సానుకూలంగా స్పందించి నాలుగు రోజులు ఆగితే ఏర్పాటు చేస్తాం అన్నట్టు చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజు, రాములు, వెంకటేష్, రాజు, రామకృష్ణ, శేఖర్, శాంతయ్య, రాములు, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి మందికి చీరలు పంపిణీ చేయనున్న నల్లమల్లి ట్రస్ట్

**నిజాంపేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ నెల 19వ తేదీన నిజాంపేట, రాజీవ్ గృహకాల్పలో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) నిర్వహిస్తున్న 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. దీనికోసం టోకెన్ల పంపిణి కార్డ్స్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వారి చేతుల మీదుగా టోకెన్ల పంపిణి కార్డ్స్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, స్రవంతి, పి. శశికళ, శశికళ, రాధిక, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన పదవ వార్షికోత్సవం వేడుకలు

**నిజాంపేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

సేవాలాల్ సేన జాతీయ మరియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రంలోని జిల్లాల, అన్ని మండల కేంద్రాలలో సేవాలాల్ సేన పదవ వార్షికోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణకరణ చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం.27/EE/CIR-20/SLPZ/GHMC/1-2/2025-26, తేది: 16.09.2025

నిట్ నం. పైన పేర్కొనబడినది. పని యొక్క కేటగిరి: సివిల్ పనులు. అంచనా మొత్తం (రూ.లక్షలలో): 44.95. బిడ్స్ స్వీకరణ కొరకు ప్రారంభ / చివరి తేదీ, సమయం: 17.09.2025 మ.03.00 గం. 24.09.2025 మ.03.00 గం. అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నం.: EE, CIR-20, SLPZ, GHMC, 9000115410.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC

DIPR.No.8110-PP/CL/Advt/1/2025-26, తేది: 16.09.2025



తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

సంక్షిప్త టెండర్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

క్ర.సం.1, నిట్ నం.31/EE/Divn-15/SBZ/GHMC/2024-25, తేది: 15.09.2025

పని యొక్క పేరు: 8 సం.లు, సివిల్ పనులు. అంచనా మొత్తం: 19.20 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ / చివరి తేదీ, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 16.09.2025 మ.03.00 గం. వద్ద. డౌన్‌లోడ్ ముగింపు తేది: 22.09.2025 మ.12.00 గం. వద్ద. బిడ్ తెరచుట: 22.09.2025 మ.12.15 గం. వద్ద. అధికారి పేరు & చిరునామా & సెల్ నం.: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, GHMC, 7995007437.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, GHMC

DIPR.No.8133-PP/CL/Advt/1/2025-26, తేది: 16.09.2025



**IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**

O.S.No. 1011 OF 2025

Between :
1.Smt. Sangisetty Sandya, W/o. late Sri Sangishetty Satyanarayana
2.Miss Sangishetty Laxmi Prasanna, D/o. late Sri Sangishetty Satyanarayana
3.Baby Sangishetty Samyuktha, D/o. late Sri Sangishetty Satyanarayana
4.Master Sangisetty Karthik, S/o. late Sri Sangishetty Satyanarayana
All R/o. 2-3-529/1/20, Bapu Nagar, Amberpet Hyderabad – 500 013. ...Plaintiffs

AND

All Concerned ...Defendant No.4

Whereas the plaintiffs have instituted above suit to declare them as only surviving legal heirs of late Sri Sangishetty Satyanarayana, who died intestate on 07-09-2024, in respect of below properties :

SCHEDULE OF THE PROPERTY-I

The house property bearing municipal **No.2-3-529/1/A/20** (Megacity No.3864) **admeasuring 101 Sq Yds,** along with 1192 square feet of constructed area consisting of ground and first floors, situated at Bapu Nagar, Amberpet, Hyderabad.

SCHEDULE OF THE PROPERTY-II

The open **plot bearing No.19**, in survey No.419, situated at Pasumamla Village, Abdullapurment Revenue mandal, Ranga Reddy district, admeasuring **150 Sq. Yds.,**

SCHEDULE OF THE PROPERTY-III

The open **plot bearing No.13,** in survey Nos.884/1ఉ & 884/1ఊ, situate at Koheda Village, Abdullapurment Revenue mandal, Ranga Reddy district (under Trukayamjal Municipality), admeasuring 150 square yards.

SCHEDULE OF THE PROPERTY-IV

The open plot bearing No.90, (VLT N/Assessment No.2120000057) in survey No.71, situate at Torrur Village, Abdullapurment Revenue mandal, Ranga Reddy district, under Trukayamjal Municipality) admeasuring **193 Sq. yards.**

SCHEDULE OF THE PROPERTY-IV

The open **plot bearing No. 47**, in survey Nos.200/అ, 200/ఆ, 200/ఇ, 200/ఈ & 200/ఉ, in Siyora Health City Phase-III, situate at Jinapally village and Grampanchayat, Bibinagar mandal, Yadadri-Bhongir district admeasuring **167 Sq. yds,**

You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to suit or who shall be accompanied by some person able to answer all such questions on the **27th day of October, 2025** at 10.30 a.m. in the forenoon to answer claim and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on said day all documents in your possession or power upon which you base your defence.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as exparte.

(BY ORDER OF THE COURT)

L. PRADHAN KUMAR & L. PRAVEEN KUMAR, Advocates

Office at # 401, Matrusree Arcade, St No.1 New Gokhale Nagar, Ramanthapur, Hyderabad. Mobile : 988 5463168



**PUBLIC NOTICE**

**FORM NO. 2 - SUMMONS FOR SETTLEMENT OF ISSUES IN THE COURT OF THE HON'BLE III ADJ, RANGAREDDY DISTRICT AT L.B. NAGAR**

**O.S. No. 383 of 2025**

Between:
SRI. GOVERDHAN LAL RATHI and 10 others ....Plaintiffs

AND

TAHSILDAR, SAROORNAGAR MANDAL and 2 others ....Defendants

TO: GENERAL PUBLIC

Whereas the Plaintiffs herein, namely:
(1) Sri Goverdhan Lal Rathi, S/o Late Madan Lal Rathi (2) Smt. Leela Devi Rathi, W/o Late Nand Kishore Rathi (3) Sri Jagdish Prasad Rathi, S/o Goverdhan Lal Rathi (4) Sri Mukesh Kumar Rathi & (5) Sri Vinay Kumar Rathi, S/o Late Nand Kishore Rathi (6) Sri Pratik Rathi & (7) Sri Krishna Rathi, S/o Jagdish Prasad Rathi
Plaintiffs 1 to 7 R/o H. No. 13-4-44, Vikas Nagar Colony, Dilsukhnagar, Ranga Reddy District, Telangana
(8) Smt. Anasuya Devi Pansari, W/o Pansari Govind Lal, D/o Sri Goverdhan Lal Rathi R/o Himayath nagar, Hyderabad. (9) Smt. Susheela Innani, W/o Rajgopal Innani, D/o Sri Goverdhan Lal Rathi, R/o Mancherial (10) Smt. Lalita Anil Inani, W/o Anil Rajaram Inani, D/o Sri Goverdhan Lal Rathi, R/o Nizamabad. (11) Smt. Purnima Mundada, W/o Puneet Mundada, D/o Late Nand Kishore Rathi, R/o Komaram Bheem,

Whereas the above Plaintiffs 1 to 11 have filed the above suit seeking declaration that Plaintiffs No.2 and 3 (Smt. Leela Devi Rathi & Sri Jagdish Prasad Rathi) are the absolute joint co-owners and possessors of the Suit Schedule Property as successors of Late Smt. Narmada Devi Rathi, wife of Plaintiff No.1, Sri Goverdhan Lal Rathi.

SUIT SCHEDULE PROPERTY

All that part and parcel of the residential house bearing GHMC H.No. 9-30/B (Old), H.No. 13-4-44 (New), Plots No.26 & 27, admeasuring 333 Sq. Yds (278.43 Sq. Mtrs.), with a plinth area of 2600 Sq. Ft. in Ground Floor and 2600 Sq. Ft. in First Floor (total 5200 Sq. Ft.), in Sy. No. 28, Vikas Nagar, Gaddiannaram Village, Saroornagar Mandal, Ranga Reddy District, Telangana, under GHMC LB Nagar Circle, Regn. Sub-District Saroornagar. Bounded by and between: - East: 30 feet wide road ; West: Plot No.16 (H.No. 13-4-51) & Plot No. 17 (H.No. 13-4-52/1 & 13-4-52/2) ; North: Plot No.28 (H.No.13-4-43); South: Plot No.26 (H.No.13-4-45).

NOTICE: Therefore, it is hereby informing that, all members of the General Public having any claim, right, title, or objection with respect to the SUIT SCHEDULE PROPERTY are hereby summoned to appear before this Court on 24th day of Oct 2025 at 10:30 A.M. in person or through a duly instructed counsel, to answer the claim. You are further directed to file a Written Statement of Defense within 30 days of service of this Summons, along with all documents relied upon. TAKE NOTICE that in default of your appearance and filing of Written Statement within the stipulated time, the suit will be heard and decided in your absence. GIVEN under my hand and seal of this Court on this 12th day of Sep 2025.

GIVEN under my hand seal of this court on this the 12th day of Sept, 2025.

BY ORDER OF THE COURT dt.
DISTRICT JUDGE,
Ranga Reddy District, LB Nagar

M/s. P.V. RAJENDRAPRASAD B.COM. B.L.,& Y.V.S. MUTHYAM B.COM., L.L.B., Advocates
1-5-187, New Maruthi Nagar, Kothapet, Hyderabad, Telangana - 500 060.
Mob: 9246541740; pvrpadvocate@gmail.com



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, TRIVENI COMPLEX, FIRST FLOOR, ABIDS, HYDERABAD**

**O.A No. 522 of 2025**

Between:
Canara Bank, Banjara Hills Branch
H.No.8-2-541, Road No.9, Banjara Hills,
Hyderabad-500 034 Rep. by its Chief Manager .....APPLICANT

AND

Mrs.Prasadam Jaya Lakshmi
W/o Venkateswar Rao Prasadam And another ....DEFENDANTS

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To
1. Mrs. Prasadam Jaya Lakshmi
W/o Venkateswar Rao Prasadam Aged about 32 years, Occ: Business R/o H.No.3-10-83/6, Guntijangaiah Colony, Chintalkuntta, KV Ranga Reddy, Hyderabad-500 074
2. M/s. Beccun Infrastructure Limited
Represented by its Managing Director Mr.P.Prashant Kumar and Mr.Ratan Prasad Director, Regd. Office at 102, Model House Punjagutta, Hyderabad-500 082 ...DEFENDANTS

Please take summon in the above OA No.522 of 2025 filed by Canara Bank, Banjara Hills Branch, before the DRT-II, Hyderabad for recovery of **Rs.47,35,009.86ps (Rupees Forty Seven Lakhs Thirty Five Thousand Nine and Eighty Six Pisa Only)** against the Defendants. The Hon'ble Tribunal ordered summons to the Defendants by way of paper publication in "VARTHA" Telugu Daily newspaper and posted the same on 06-10-2025.

In accordance with Sub-Section 4 of Section 19 of the Act, you the Defendants are directed as under:
i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
ii)To disclose particulars of assets other than properties and assets specified by Applicant under serial number 3A of the Original Application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in ordinary course of his business, any other assets over which security interest is created and/or other assets and properties specified by applicant under serial number 3A of the Original Application without the prior approval of the Tribunal.
v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with Bank or Financial Institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 06-10-2025 at 10:30 Am at Debts Recovery Tribunal-II Hyderabad, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this day of the 09th day of September, 2025.

// By Order of the Tribunal//
REGISTRAR
Debt Recovery Tribunal-II, Hyderabad.



**PUBLIC NOTICE**

NOTICE is hereby given that, **SRI GULAM JABBAR** S/o. Gulam Samdani, aged about 41 Yrs, Occu: Pvt. Employee, R/o: H.No. 8-3-229/A7, Yousufguda, Hyderabad, Telangana, who is the rightful owner of the property of Open Plot bearing No.258/1 in Survey No.358/ఆ, admeasuring 200 Sq.Yds., or 167.22 Sq.Mtrs., situated at NANDIGAMA VILLAGE, PATANCHERU MANDAL, under G.P. Nandigama, Medak District, Telangana. That, on 30th August, 2025, he along with his wife went to his brother's house at Chandanagar, Hyderabad, to collect the Original Registered Sale Deeds vide Document No: 7470 of 2016 dated: 04th April 2016, registered at SRO Medak, Sangareddy. At about 6:00 PM they got into an auto-rickshaw at Ameerpet to come back home at Yousufguda, Hyderabad. At about 7:00 PM they reached their house at Yousufguda and stepped out of the auto-rickshaw and he suddenly received an emergency call from his friend, while talking to him on the phone he paid the amount to the auto-rickshaw and they accidently forgot the original documents in the auto-rickshaw. By the time they could recollect that they have forgot the Original Document in the auto-rickshaw, the auto left the place. Further, they made their efforts to trace the document, but it is lost beyond recovery. Any person/s having found the above mentioned Original Link Documents in respect to the said property will be rewarded and the same are required to intimate to the below address.

Sd/- K. E. HARI PRASAD
SYEDA MONA AHMED
Advocates
D.No: 21-6-270, 1st Floor, Babri Alawa Masjid Road, Ghansi Bazar, Hyderabad, Telangana-500002.
Cell No. 9848187222



**IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE SANGA REDDY DISTRICT AT : SANGA REDDY**

I. A. No of 2025.
In
I. A. No 177 of 2025
In
A.S.S.R. No. 4938 of 2024

Between:
**Gadde Sri Venkata Satya Siva Prasad** ...Appellant/Plaintiff

AND

**D1) GSVSS Prasad,** S/o. G. Sreedhar Rao,Aged about 62 years, Occ: Business, R/o. 6-2-44/4, A.C. Gaurds, Hyderabad.
**D2) M.V. Narayana Rao,** S/o. M. Sesha Rao Aged 65 yrs, Occu: Business, R/O M I G 214,K P H B, Hyderabad.
**D3) The Joint Sub-Registrar II,** Sanga Reddy. ....Defendents

TO
**1. GSVSS Prasad,** S/o. G. Sreedhar Rao, Aged about 62 years, Occ: Business, R/o. 6-2-44/4, A.C. Gaurds, Hyderabad (Defendant No. 1)
**2. M.V. Narayana Rao,** S/o. M. Sesha Rao, Aged 65 yrs, Occu: Business, R/O MIG 214, KPHB, Hyderabad. (Defendant No. 2)

NOTICE

Please take notice that the Plaintiff has filed the above Suit for Declaration to Declare the Agreement of Sale cum GPA (with possession) bearing Document No. 6401/2006 as null and void, wherein the Hon'ble Court ordered to take out substituted service by way of publication and posted to **08-10-2025** for your appearance.

**B. KOTESWARA RAO**
Advocate
Plot No. 52, S T R Residency, B K Guda, Hyderabad-500038.
Cell: 9052496565 / 9642661188.



**IN THE COURT OF THE XV ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT IBRAHIMPATNAM**

**O.P. NO. 89 OF 2024**

BETWEEN:
**Pandi Sunitha** ...PETITIONERS

AND

**Jeevan and others** ...RESPONDENTS

NOTICE

To
**M/s SSISPL-OGL CONSORTIUM,** Rep. by its Gushidi Satyam, S/o. Not Know, Age Major, Occ: Owner of the Crime Vehilce, R/o. 4th Floor, Plot No. 359 to 363, Centerpoint Building, US Counsel, Begumpet S.P. Road, Secunderabad, Hyderabad Respondent No.2

Please take notice that the above said petitioner alongwith other petitioners are filed the above case for the death of her husband in a road accident aganist the respondents. Before the above said court the said case is coming for Respondent No.1 appearance on **29-9-2025** Hence your hereby informed to appear before the above said court on **29-9-2025 at about 10-30 A.M** in person or through your counsel failing which the matter will be decided in your absence according to law.

( By order of the court )

**K. SADANANDAM**
Advocate
R/o. 16-11-418/3/2, Moosarambagh, Dilsukhnagar, Hyderabad-36
Cell No. 9848504133

## మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపును వెనక్కి తీసుకోవాలి



**నేరేడ్మెట్, సెప్టెంబర్ 16:ప్రభాతవార్త**

మల్కాజ్గిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని బోడుప్పల్‌కు తరలించే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని మల్కాజ్గిరి నివాసితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, కమిషనర్ అండ్ ఐజి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, జిల్లా రిజిస్ట్రార్, మల్కాజ్గిరి సబ్ రిజిస్ట్రార్‌లకు వినతిపత్రం సమర్పించారు. నివాసితులు మాట్లాడుతూ..జిల్లా పేరు మేడ్చల్-మల్కాజ్గిరి. ఈ జిల్లాకు కేంద్రబిందువు మల్కాజ్గిరి. ఇక్కడే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రక్కన సర్వే నెంబర్ 278లో రెండు ఎకరాల పైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది. అందువల్ల సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మల్కాజ్గిరిలోనే నిర్మించాలి. బోడుప్పల్‌కు తరలించడం ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణయం అవుతుంది" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పూలపల్లి సుందర్ యాదవ్, పొనగంటి హరి, కుట్టి శ్రీనివాస్ యాదవ్, బులెట్ శ్రీనివాస్, సాయి నరేష్, సానాది శంకర్, చేకొండ నరేష్ బాబు, ప్రశాంత్, సొల్ల శ్రీనివాస్, ఐలయ్య, వడ్డీ రాకేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**నేరెడ్ మెట్ యాప్రల్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త :**

సేవపక్వాడా కార్యక్రమంలో భాగంగా 136వ డివిజన్బిజెపి అధ్యక్షుడు ఆదిత్య ఆధ్వర్యంలో సోమవారం యాప్రల్ అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ బాబు, ధనలక్ష్మి దంపతులు ముఖ్య భూమిక వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్య అనేది ప్రతి చిన్నారికి హక్కు అని, వారికి అవసరమైన పుస్తకాలు, స్కూల్ బ్యాగులు అందించడం ద్వారా వారి చదువును ప్రోత్సహించాలని తెలిపారు. చిన్నారులు చదువులో ముందుకు సాగి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్ర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని పిల్లలతో కలిసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి హాజరై పిల్లలకు ఆశీర్వచనాలు అందించారు. స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి దంపతులు, డివిజన్ ఇంచార్జి రమేష్ గౌడ్, ప్రసన్న, దినేష్, చిట్టాల శర్మ, పరస్మల్ జైన్, శ్యామ్, హరీష్ పులి, భాస్కర్, నవీన్, కృష్ణ కుమారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై కార్పొరేటర్ సమీక్ష



**మల్కాజిగిరి సెప్టెంబర్ 16,ప్రభాతవార్త :**

మల్కాజ్గిరి సర్కిల్ కార్యాలయంలో కార్పొరేటర్ శ్రవణ్ డివిజన్ అభివృద్ధి పనులపై సమీక్ష నివర్వహించారు.ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ నగర్ స్మశాన వాటికను పూర్తిస్థాయిలో అభివృద్ధి చెయ్యాలని కోరారు. గ్యాస్ బుర్నర్ పనులు పూర్తయినా ఎందుకు మొదలు పెట్టట్లేదన్నారు. స్మశాన వాటికలో ఆస్తికాలకు,పిండ ప్రధాన రూములు, టాయిలెట్స్ తదితర పనులు యుద్ధ ప్రాతిపదికన చెప్పటాలని కోరారు.స్మశానలలో అనాధ శవాల దహనానికి సైతం వేలల్లో డబ్బు వాసులు చెయ్యడం పై చెర్యలు తీసుకోవాలని డి. సి సుల్తానా గారిని కోరారు.సఫిలగూడ సుందరీకరణ, గుర్రపు డెక్క తీసివేత పనులు వేగవంతం చెయ్యాలని కోరారు.పనులు నాలా, పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చెయ్యాలని, కొత్త పనులకు ప్రతి పాదనలు సిద్ధం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ. ఈ లక్ష్మమాన్, ఏ. ఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## ప్రజల మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు
### ఎంపి ఈటల రాజేందర్



రాంప్రదీప్ ఆధ్వర్యంలో ఎంపీ రాజేందర్‌ను కలిసిన లక్ష్మీ నగర్ కాలనీ వాసులు

**కుషాయిగూడ సెప్టెంబర్ 16 ,ప్రభాతవార్త.**

కాలనీలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక ఎంపీ నిధులను అందిస్తామని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ ఎస్ బి కాలనీ క డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో గల పురాతనమైన స్మశాన వాటిక దుస్థితి విషయమై సౌకర్యాలు లేని విషయమై డివిజన్ బిజెపి అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునిగంటి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎంపీ రాజేందర్ ను కలిశారు. కాలనీ సమస్యలపై వెంటనే స్పందించిన ఎంపీ జిహెచ్ఎంసి కమిషనర్ కు తన అధికారిక లెటర్ ను రాసి పంపారు. సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించిన ఎంపీ రాజేందర్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని సుమారు 25 కాలనీలకు ఉపయోగపడుతున్న అతి పురాతన స్మశాన వాటిక దుస్థితిలో ఉన్న విషయంపై మోక్షం లభించడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు. స్మశాన వాటిక అభివృద్ధి ఆధునీకరణకు శ్రీకారం చుట్టనున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బ్రహ్మ చారి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు గోపు రాజేశ్వర్, జంగ బాలరాజ్, ఉపాధ్యక్షులు సాయి పవన్, హర్ష గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షులు శశికళ, యువ మోర్చా అధ్యక్షులు దేవేందర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి వీడ్కోలు సభలో విద్యార్థుల కన్నీరు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

కొత్తపేట డివిజన్ ఇంద్రానగర్ ఉపాధ్యాయుడు వేణుగోపాల్ రెడ్డి పదొన్నతి పై వెళ్తున్న సందర్భంగా మంగళవారం వీడ్కోలు సభ రోహిణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా నాగోల్ కాంప్లెక్స్ ఇంచార్జ్ అధ్యక్షులు, కార్యదర్శులు సుధాకర్, కట్ట ఆంజనేయులు హాజరయ్యారు. పాల్గొన్నారు గత ఏడున్నర సంవత్సరాలుగా వేణుగోపాల్ రెడ్డి 20 మంది విద్యార్థుల నుండి 60 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించి నాణ్యత గల విద్యను అందించడం అభినందనీయమన్నారు. బోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విద్యార్థులకు బోధించారని, మౌలిక వసతులను స్థానిక దాతల ద్వారా సమకూర్చారన్నారు. వేణుగోపాల్ రెడ్డి ఎమోషన్ పై వెళుతుంటే విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.

# పీర్జాదిగూడలో బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు చేయండి



ఫిర్జాదిగూడ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న మాజీ మేయర్ అమర్ సింగ్ ,కుర్ర శివకుమార్ గౌడ్, రామ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు

**మేడిపల్లి , సెప్టెంబర్ 16:ప్రభాతవార్త ;** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, రాబోయే నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై సమావేశం జరిగింది. మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అందుకు చేయవలసిన ఏర్పాట్లు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు భాగంగా అవసరమైన ప్రదేశాలలో లైటింగ్, సౌండ్, గ్రావెల్ వర్క్స్, పటాకుల ప్రదర్శన చేయాలని కమిషనర్ త్రిలేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ , పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మాజీ కార్పొరేటర్ యంపల్ల అనంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు బుచ్చి యాదవ్, మహిళా అధ్యక్షురాలు ఎన్ ఎన్ కే దుర్గ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుముల అజయ్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు, అలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ సొసైటీ పిఏసి ఛైర్మన్‌గా నియమితులైన బంగారి బాబుకు అభినందనల వెల్లువ



బంగారి బాబును సన్మానించి మిఠాయిలు తినిపిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘ పర్సన్ ఇంఛార్జి (పిఏసి) ఛైర్మన్‌గా నియమితులైన బంగారి బాబుకు అభినందనలు వెల్లువెత్తాయి. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ గ్రామాన్ని అదే విధంగా హైదరాబాద్ నగరంలోని సైదాబాద్ దోబీఘాట్ చౌరస్తాను కేంద్రాలుగా చేసుకొని రైతులకు, ఖాతాదారులకు సేవలు అందిస్తున్న ఈ సొసైటీకి పర్సన్ ఇంఛార్జి వైస్ ఛైర్మన్‌గా ఉన్న బంగారి బాబు కాంగ్రెస్ పాలనలో రంగారెడ్డి జిల్లా సహకార అధికారి/జిల్లా సంయుక్త సంచాలకుడు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు సొసైటీకి పిఏసి ఛైర్మన్‌గా నియమితులైన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ ఆయన స్వగ్రామం నాదర్‌గుల్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బాబును కలిసి శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మంఖాల్ యాదగిరి కోళ్ళపడక్ ప్రవీణ్, పాండు, నాదర్‌గుల్‌కు చెందిన మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పుట్టగళ్ళ జగన్, బంగారి అశోక్, మురళి, బండి సామయ్య యాదవ్, దండు వెంకటేశ్ యాదవ్, గడ్డం చిన్న, యాతం కుమార్ యాదవ్, అంకంగారి వెంకటేశ్‌గౌడ్, యాతం మహేందర్ యాదవ్, మోతకాని బాలరాజ్ ముదిరాజ్‌లతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు బాబును కలిసి సన్మానించారు. అదే విధంగా పార్టీకి చెందిన పలువురు సీనియర్లు, మాజీ ప్రజాప్రతినిధులు ఫోన్‌లో బంగారి బాబుకు అభినందనలు తెలిపారు.

**నేడు పిఏసి ఛైర్మన్‌గా బాధ్యతల స్వీకారం**

కాగా బుధవారం ఉదయం 10 గంటలకు నాదర్‌గుల్‌లోని భాగ్యనగర్ సొసైటీ కార్యాలయంలో పిఏసి నూతన ఛైర్మన్‌గా బంగారి బాబు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు సంబంధిత సొసైటీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో తన బాధ్యత స్వీకార కార్యక్రమానికి హాజరుకావాలంటూ మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని అదే విధంగా సొసైటీకి చెందిన మాజీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డితో పాటు డైరెక్టర్లనందరినీ ఆహ్వానించినట్లు బాబు తెలిపారు.

# మీర్‌పేట్ త్రివేణినగర్ ఫేస్-1 కాలనీలో డ్రైనేజీ సమస్యలు

**-కాలనీలో పారుతున్న మురికి నీరు, బోర్ల నుండి వస్తున్న కలుషిత నీరు**
**-స్థానికుల ఇబ్బందులు.. పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి**



కాలనీలోకి చేరుతున్న డ్రైనేజీ మురికి నీరు



బోర్ల గుండా వస్తున్న కలుషిత నీరు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** చిన్న పాటి వర్షాలకే మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని త్రివేణీనగర్ ఫేస్-1 కాలనీలో డ్రైనేజీలు పొంగి రోడ్లపై ప్రవహిస్తూ స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుజేస్తున్నాయి. 14వ డివిజన్ కిందకు వచ్చే ఈ కాలనీలో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నా కార్పొరేషన్ తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాలు ఎప్పుడు కురిసినా ఎగువన ఉన్న త్రివేణీనగర్ కాలనీ నుండి డ్రైనేజీ, వరద నీరు దిగువనున్న ఫేస్-1 కాలనీని ముంచెత్తుతున్నది. దీంతో కాలనీ అంతర్గత రోడ్ల గుండా మురికి నీరు ఇళ్ళల్లోకి చేరుతూ బోర్లను సైతం కలుషితం చేస్తున్నది. ఈ నేపథ్యంలో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. త్రివేణీనగర్ ఫేస్ 2,3, 4,5లలో వర్షపు నీటివ కోసం లక్షలాది రూపాయలతో సరైన ప్రణాళిక లేకుండా అధికారులు ఏర్పాటు చేసిన పైప్‌లైన్ త్రివేణీనగర్ ఫేస్-1 కాలనీకి శాపంగా మారుతున్నది. కురిసే వర్షాలకు వరద నీరు, డ్రైనేజీ మురికి నీరు అంతా కాలనీ గుండా ప్రవహిస్తూ ఓపెన్ కాలువ ద్వారా కాలనీకి అనుకొని ఉన్న మిథాని ప్రహరీగోడ లోపలికి వెళ్తున్నది. ఈక్రమంలో కాలనీలోని బోర్లు కలుషితం అవ్వడంతో పాటు అంటు వ్యాధులకు అవకాశం కలుగుతున్నది. మూడు రోజులకు ఒక సారి కృష్ణా నీరు సరఫరా అవడం వల్ల బోరు నీరే కాలనీవాసులకు ఆధారమవుతున్నది. ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు కలుషితం అవుతున్న కారణంగా ఇళ్ళల్లోని బోర్ల గుండా దుర్వాసనతో కూడిన మురికి నీరు వస్తుండడం వల్ల ఉపయోగించలేని దుస్థితి నెలకొందని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో కమీషనర్ స్పందించి కాలనీలో పర్యటించి వాస్తవాలు తెలుసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కాలనీ అధ్యక్షుడు గాదం రమేష్‌తో పాటు కాలనీవాసులు కోరుతున్నారు.

## చిలుకానగర్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు : బన్నాల గీత



ఉప్పల్ బీరప్పగడ్డలో డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లో దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలోని సాయి రాంకాలనీ, బీరప్పగడ్డ, తదితర ప్రాంతాల్లో రూ.56 లక్షల వ్యయంతో చేపడుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. సివరేజీ, వరద నీటి కాలువ పనులు చేపడుతున్నామని, పైప్‌లైన్లు పూర్తయిన తర్వాత సిసి రోడ్లు వేస్తామని తెలిపారు. పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నేతలు కొక్కొండ జగన్, బింగి శ్రీనివాస్, సాబేర్ పాషా, రవీంద్రరెడ్డి,నంద గోపాల్, ప్రకాష్, బస్తీవాసులు ఇంద్రసేనారెడ్డి, ఆనంద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరకాలనీలో కార్పొరేటర్ రజితరెడ్డి పర్యటన



ఉప్పల్ వెంకటేశ్వరకాలనీలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరిచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలను స్థానికులు కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చారు. కాలనీలోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. త్వరలోనే వెంకటేశ్వర కాలనీలో మిగిలిన ప్రాంతాల్లో కూడా సిసి రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సత్యనారాయణ, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహచారి,బాకారం లక్ష్మణ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్, అన్నపురెడ్డి అపూర్ణ, సోమయ్య, పేరయ్య, రవీందర్, శ్రీనివాసరావు,వెంకటేష్ గౌడ్, స్వామి,వెంకటేష్ యాదవ్, వెంకటరమణ రెడ్డి ఆర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## విమోచన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సురేందర్ యాదవ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. సేవ పక్షం కార్యక్రమాలలో బాగంగా తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శా' జయంతి వరకు నిర్వహించబోయే కార్యక్రమాల పై కార్యశాల నాగోల్ డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకుడు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, నాగోల్ డివిజన్ అధ్యక్షులు పంగ శ్రీకాంత్, సేవాపక్ష నాగోల్ డివిజన్ కన్వీనర్ పాల్వాయి సంజీవరెడ్డి, ఎన్.పద్మారెడ్డి, కేసి పద్మారెడ్డి, గీతరెడ్డి, కొండబత్తుల శ్రీనివాస్. నరేష్. చంద్రశేఖర్, డప్పు రాజు రావుల శ్రీనివాస్, మునిందర్, తరల్. అశోక్. తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట డివిజన్‌లోని సమస్యలపై మంత్రికి వినతి



మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దుర్గారెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్‌లోని ప్రధాన సమస్యల గురించి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయం ధర్మకర్త, ఎంఆర్‌ఆర్ కాలనీ ప్రధాన కార్యదర్శి నారాయణ దుర్గారెడ్డి మంగళవారం ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్, మారుతీనగర్, సుల్తాన్‌వాల్యా, శ్రీనిధి కాలనీ, మాధవనగర్, ఎస్.వి.కాలనీ తదితర కాలనీలలోని సమస్యలను మంత్రికి వివరించారు. భుములు, టాక్స్ సంబంధిత సమస్యలను మంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెటింగ్ కమిటి డైరెక్టర్ మెగావత్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## నాలాలో వరదనీరు సాఫీగా వెళ్లేలా హైడ్రా చర్యలు

**సైదాబాద్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మినగర్ కాలనీ, సుబ్రమణ్యంనగర్ కాలనీలలో నాలాలో వరదనీటికి అడ్డుగా ఉన్న వ్యర్థాలు, చెత్తా చెదారాన్ని హైడ్రా అధికారులు జెసిబితో తొలగించారు. వరదనీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. హైడ్రా అధికారుల చర్యల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## అనారోగ్య బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**తుర్కయంజాల్ సెప్టెంబర్16, ప్రభాతవార్త**

సంపెట శ్రీను గౌడ్ సుమారు 15 సంవత్సరాల క్రితం సూర్యాపేట నుండి వచ్చి కోహెడ గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలసి అద్దెకు ఉంటూ గీత కార్మికుడిగా పని చేసుకుంటూ భార్య సంపెట రేణుక దినసరి కూలీగా పని చేస్తూ జీవనం గడుపుతున్నారు, సంవత్సరం క్రితం సంపెట శ్రీను గౌడ్ కి రెండు కిడ్నీలు ఫెయిల్ అవడంతో ఓవైసీ హాస్పిటల్ లో వారానికి మూడు సార్లు డయాలసిస్ చేసుకుంటూ బెడ్ కే పరిమితం అయ్యాడు.ఇదే క్రమంలో భార్య రేణుక ఇంట్లో కాలు జారి పడడం తో ప్రక్కటేముక బోన్ విరగడం తో బంధువుల సహాయంతో హాస్పిటల్ లో చేర్చి సర్జరీ చేయించారు 2 లక్షలు ఖర్చు అయింది ఈ విషయం తెలుసుకున్న డయాలసిస్ పేషెంట్ శ్రీను గౌడ్ కి బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయింది ఒవైసీ హాస్పిటల్ చేరిస్తే 4 లక్షల వరకు ఖర్చు అయింది.ఆ తర్వాత నిమ్స్ కు రాస్తే అక్కడ బెడ్ లు లేకపోవడం తో ఉస్మానియా కు పంపారు ప్రస్తుతం ఉస్మానియా లో చికిత్స పొందుతున్నాడు.వీరికి ఒక బాబు సంపెట అరుణ్ (18), అమ్మాయి సంపెట హారిక (18)లు ఉన్నారు..అప్పటికే ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం పై నుండి ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టడం తో అందిన కాడికి అప్పులు తెచ్చి హాస్పిటల్ లో ఖర్చు పెట్టడం జరిగింది తల్లి తండ్రి ఇద్దరు బెడ్ కే పరిమితం కావడం తో దిక్కు తోచని పరిస్థితి లో ఆ కుటుంబం ఉందని తెలిసి తుర్కయాంజాల్ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు వద్దిగల్ల బాబు మరియు మున్సిపాలిటీ కమిటీ సభ్యులతో కలసి వారిని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది అందరు కూడా మానవత దృక్పథం తో తోచిన సహాయం ఫోన్ పే నెంబర్ 7386263355 (సంపెట రేణుక)కి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, కొహెడ సెక్టార్ అధ్యక్షులు,శీలం అంగద్ కుమార్,బుస్సు నాగరాజు,రాయగిరి ఐలయ్య పాల్గొన్నారు

## భవితరాల కోసం ప్రకృతి పరిరక్షణ అవసరం
### - ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు



**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 16 : ప్రభాతవార్త.**

ప్రకృతి సంపదను కాపాడుకోవడం, ఓజోన్ పొరను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు అన్నారు. మంగళవారం కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓజోన్ పొర తరుగుదల – దాని దుష్ప్రభావాలు" అనే అంశంపై అవగాహన కల్పించారు.రసాయన శాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ అడవిరాజు, అధ్యాపకురాలు స్వాతి ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ..ఓజోన్ పొర తగ్గిపోతే భవిష్యత్తు తరాల మనుగడ ప్రమాదంలో పడుతుంది. ప్రకృతి పరిరక్షణకు నేటి యువత ముందడుగు వేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రొ. వెంకట్ రెడ్డి, గుణకార్, డాక్టర్ అహల్య, డాక్టర్ లలిత, డాక్టర్ హరితలు పాల్గొని విద్యార్థులకు ఓజోన్ పొర ప్రాముఖ్యత, దాని సంరక్షణ అవసరాన్ని వివరించారు. విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ప్రెజెంటేషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజేతలకు ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం బహుమతులు అందజేశారు.అకడమిక్ కోఆర్డినేటర్ గుణాకర్, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ వినోద్ బాబు, మల్లిక, డాక్టర్ జగన్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ ప్రదీప్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు కూడా చురుకుగా స్పందించి, ఓజోన్ పొర సంరక్షణలో భాగస్వామ్యం అవుతామన్న హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



కేటీఆర్ ను సన్మానిస్తున్న జిన్నారం విట్టల్ రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసి శాలువాతో విటల్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన ఘనత కేసిఆర్కే దక్కుతుందన్నారు.

## ఇంజనీర్లు లేనిదే దేశ ప్రగతి లేదు : గవర్నర్ ఇన్నారెడ్డి




ఇంజన్ ఏర్లను సన్మానిస్తున్న లైన్స్ క్లబ్ ఆఫ్ డిస్టిక్ 320సి

**కుషాయిగూడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త.**

ఇంజనీర్లు లేనిదే దేశ ప్రగతి లేదని లైవ్ క్లబ్ ఆఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ,జయంతిని, ఇంజనీర్స్ డే పురస్కరించుకొని ఇంజనీర్స్ ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ కార్యక్రమం నిర్వాహకులు సభాధ్యక్షులు లయన్ పోలాస రమేష్ అధ్యక్షతన కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ హాల్లో డిస్టిక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంజనీర్ల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, టీజీ ఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఇంజనీర్ అన్వర్ భాష, జిహెచ్ఎంసిడి బాలకృష్ణ,చర్లపల్లి విద్యుత్ ఏ డి ఈ రామదాస్ కుషాయిగూడ విద్యుత్ ఏఈ రామకృష్ణ, రవీందర్ లతోపాటు ఈ సందర్భంగా అన్ని విభాగాల ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్సీ సీఈవో డాక్టర్డి ఎస్ శెట్టి, డిస్టిక్ గేట్ వైస్ చైర్ పర్సన్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరీష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కే ఎన్ రెడ్డి, సూర్యనారాయణ, రమేష్ లక్ష్మణ్, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ కళ్ళెం కృష్ణారెడ్డి, సెకండ్ వాయిస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మండా సురేష్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్, కిరణ్ కుమార్ సంపత్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్



సిసి రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం. సెప్టెంబర్.16.ప్రభాతవార్త**

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ లో సిద్ధార్థ స్కూల్ నుంచి డిపిఎస్ స్కూల్ వరకు నిర్మాణం జరు గుతున్న సిసి రోడ్డు పనులను ఈ రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత మరియు లెవెల్స్ సరి చూసుకుంటూ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సంబంధిత అధికారులతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, శంకరన్న డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, డివిజన్ సోషల్ మీడియా కన్వీనర్ కాంతారావు మరియు తదితరులు ఉన్నారు.

## బదిలీ అయినా రెవెన్యూ అధికారులను ప్రశంసించిన కమిషనర్ శైలజ



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బదిలీ అయిన అధికారులను ప్రశంసిస్తున్న బోడుప్పల్ కమిషనర్ శైలజ

**బోడుప్పల్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త;**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ రెవెన్యూ పాలన నిమిత్తం బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు విధులు నిర్వహిస్తున్న ఎ. రవి కుమార్, ఎమ్. వనిత, ఎమ్. కమలాకర్ బదిలీ పై వెళ్లడం జరిగినది.ఈ సందర్భంగా కమీషనర్ వారిని శాలువ , మెమెంటో తో సత్కరించడం జరిగినది.ఈ సందర్భముగా కమీషనర్ మాట్లాడుతూ... బోడుప్పల్‌కు అందించిన సేవలకు గాను వారిని ప్రశంసించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామ్ సుందర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, అసిస్టెంట్ ఇంజనీరు రాకేష్, మేనేజర్ ప్రవీణ్ కుమార్,రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు,అకౌంట్స్ అధికారి లక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి కావ్య,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంగీత, వార్డ్ ఆఫీసర్స్, స్టాఫ్ పాల్గొని వారికి అభినందనలు తెలిపి వీడ్కోలు పలికారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** నార్సింగ్ లో జరిగే 2025 ఫోటో ఎక్స్పో విజయవంతం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. దిల్ సుఖ్ నగర్ ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 2025 ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఎమ్మెల్యే మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోలు కేవలం చిత్రాలు మాత్రమే కావని అన్నారు. ఒక కాలానికి చెందిన సంఘటనలు, వ్యక్తుల భావోద్వేగాలను దాచి ఉంచుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఐతరాజు శ్రీనివాస్, సెక్రటరీ సుంకర అశోక్, కోశాధికారి కొత్త శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ అలీ సాయబ్, సోను కుమార్, అంజన్ కుమార్, బద్రీనాథ్, ప్రదీప్, నబి, శ్రీనివాస్ గౌడ్ సబ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సామర్థ్య నిర్మాణ శిక్షణ

**ఉప్పల్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :**

ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జాతీయ పాఠశాల ఎస్సీ, ఎస్టీ హబ్ పథకం కింద యువత, మహిళలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రభుత్వం జాతీయ ప్రాయోజిత ఉచిత సామర్థ్య నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో కళాశాల బాలికలు నిర్వహించిన ఒకరోజు సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సబ్బు తయారీ, పుస్తక తయారీ యూనిట్ (హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ)ని సందర్శించారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డా.ఈ. విజయ విద్యార్థులను ప్రేరేపించగా, మహిళ సాధికారత విభాగం సమన్వయకర్త డా.ఎన్.రాజశ్రీ, వాణిజ్య విభాగం అధ్యాపకురాలు ఎల్.అనూష విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.